RNI TEL TEL 2024/89323.

# జన సంఘర్షణ

మా లక్ష్యం సామాన్యుని పక్షం

తెలుగు దినపత్రిక

| నిజామాబాద్ Nizamabad | సంపుటి : 03 Vol: 03 | సంచిక : 53 Vol: 53 | మార్చి 11 బుధవారం 2026 March 11 Wednesday 2026 | ఎడిటర్ : రాచమల్లు మాధవి Editor : rachamallu madhavi | పేజీలు 08 Pages 08 | వెల : రూ. 6.00 Cost: Rs 6.00 |
|---|---|---|---|---|---|---|

సాగర్ కాలువ పనులను పూర్తి చేయాలి 2

## గ్రామపంచాయతీలకు శాశ్వత భవనాలు

### ఉప ముఖ్యమంత్రి సమీక్ష




**హైదరాబాద్, మార్చి 10 జన సంఘర్షణ :** తెలంగాణ రాష్ట్రంలోని అన్ని గ్రామ పంచాయతీలకు రాబోయే మూడేళ్లలో శాశ్వత భవనాలను నిర్మించాలని ప్రభుత్వం నిర్ణయించింది. మంగళవారం వివిధ శాఖల అధికారులు, మంత్రులతో నిర్వహించిన బడ్జెట్ సమీక్షా సమావేశంలో ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఈ విషయాన్ని వెల్లడించారు. బీసీ సంక్షేమ శాఖ అధికారులతో భేటీ అయిన ఆయన, హాస్టళ్లు మరియు గురుకులాల అభివృద్ధికి అవసరమైన నిధుల మంజూరుపై చర్చించారు.

మిగతా 2వ పేజిలో..

# ఎల్పీజీ గ్యాస్ కొరత తలెత్తొద్దు

- ప్రధాని నరేంద్ర మోదీ విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్,
- పెట్రోలియం శాఖ మంత్రి హర్దీప్ సింగ్ పూరీలతో అత్యవసర భేటీ



**న్యూఢిల్లీ, మార్చి 10 జన సంఘర్షణ :** దేశవ్యాప్తంగా ఎల్పీజీ గ్యాస్ కొరత తలెత్తకుండా కేంద్ర పెట్రోలియం శాఖ అప్రమత్తమైంది. అంతర్జాతీయంగా నెలకొన్న ఉద్రిక్తతలు, ముఖ్యంగా ఇరాన్ యుద్ధ పరిణామాల నేపథ్యంలో దేశీయంగా గ్యాస్ ఉత్పత్తిని తక్షణమే 10 శాతం పెంచాలని ప్రభుత్వ, ప్రైవేట్ రంగ ఇంధన కంపెనీలను ఆదేశించింది. ఈ సంక్షోభ పరిస్థితులపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మంగళవారం విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్, పెట్రోలియం శాఖ

మిగతా 2వ పేజిలో..

# భారీ ప్రాజెక్టులకు ఆమోదం

### మంత్రివర్గ సమావేశంలో పలు సంచలన నిర్ణయాలు




**న్యూఢిల్లీ, మార్చి 10 జన సంఘర్షణ :** దేశవ్యాప్తంగా మౌలిక సదుపాయాల కల్పనే ధ్యేయంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అధ్యక్షతన జరిగిన కేంద్ర మంత్రివర్గ సమావేశం పలు సంచలన నిర్ణయాలు తీసుకుంది. సుమారు రూ. 8.8 లక్షల కోట్ల విలువైన ఆరు భారీ ప్రాజెక్టులతో పాటు, జల్ జీవన్ మిషన్ 2.0 కోసం మరో రూ. 8.7 లక్షల కోట్లు కేటాయిస్తూ కేబినెట్ ఆమోదం తెలిపింది. ఈ వివరాలను కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్ మీడియాకు వెల్లడిస్తూ, ఈ భారీ పెట్టుబడులు దేశ ఆర్థిక వ్యవస్థను పరుగులు పెట్టించడమే కాకుండా సామాన్యుల జీవన ప్రమాణాలను మెరుగుపరుస్తాయని ధీమా వ్యక్తం చేశారు. గతంలో ప్రారంభించిన జల్ జీవన్ మిషన్ ద్వారా ఇప్పటికే 81 శాతం గ్రామీణ గృహాలకు తాగునీరు అందగా, రెండో దశలో మిగిలిన ప్రతి ఇంటికీ కుళాయి కనెక్షన్ ఇవ్వడంతో పాటు మౌలిక వసతులను మరింత బలోపేతం చేయాలని

మిగతా 2వ పేజిలో..



## తెలంగాణాకు అంతర్జాతీయ బ్రాండింగ్,

**హైదరాబాద్, మార్చి 10 జన సంఘర్షణ** తెలంగాణ పర్యాటక రంగాన్ని దేశంలోనే అగ్రగామిగా నిలబెట్టేందుకు ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు స్పష్టం చేశారు. మంగళవారం హిమాయత్‌నగర్‌లోని తెలంగాణ పర్యాటక అభివృద్ధి సంస్థ కార్యాలయంలో నిర్వహించిన ఉన్నత స్థాయి సమీక్షా సమావేశంలో ఆయన అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆకాంక్షలకు అనుగుణంగా తెలంగాణను అంతర్జాతీయ పర్యాటక చిత్రపటంలో నిలబెట్టేలా బ్రాండింగ్, ప్రచార కార్యక్రమాలపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. రాష్ట్రంలోని ప్రముఖ పర్యాటక ప్రాంతాలకు వెళ్లే దారుల్లో పర్యాటకులు ఇబ్బంది పడకుండా వెంటనే సూచిక బోర్డులను

మిగతా 2వ పేజిలో..

## 'మిలియన్ మార్చ్'కు 15 ఏండ్లు

### కేటీఆర్ ట్వీట్

**హైదరాబాద్, మార్చి 10 జన సంఘర్షణ :** తెలంగాణ మలిదశ ఉద్యమ చరిత్రలో అత్యంత కీలక ఘట్టమైన 'మిలియన్ మార్చ్' జరిగి నేటికి పదిహేనేళ్లు పూర్తయిన సందర్భంగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆనాటి స్మృతులను గుర్తు చేసుకున్నారు. స్వరాష్ట్ర సాధన కోసం ట్యాంక్‌బండ్‌పై యావత్ తెలంగాణ సమాజం ఏకమై గర్జించిన తీరును ఆయన కొనియాడారు. 2011 మార్చి 10న జరిగిన ఈ మహా ప్రదర్శన, తెలంగాణ ఉద్యమాన్ని మలుపు తిప్పిన అద్భుత ఘట్టమని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా తన ఎక్స్ (ట్విట్టర్) ఖాతాలో స్పందించిన కేటీఆర్, ఆనాడు ప్రభుత్వం విధించిన

మిగతా 2వ పేజిలో..



## ఎల్పీజీ గ్యాస్ కొరత తలెత్తొద్దు

**మొదటిపేజీ తరువాయి..** మంత్రి హర్దీప్ సింగ్ పూరీలతో అత్యవసర భేటీ నిర్వహించారు. యుద్ధం కారణంగా సరఫరాలో అంతరాయాలు ఏర్పడి సామాన్యులపై భారం పడకుండా చూడాలని ప్రధాని స్పష్టం చేశారు. హర్మూజ్ జలసంధిలో నౌకల రాకపోకలకు ఆటంకాలు కలిగినప్పటికీ, భారత రిఫైనరీలు పూర్తి సామర్థ్యంతో పనిచేస్తున్నాయని, ముడిచమురు దిగుమతుల్లో 70 శాతం ఇతర వనరుల నుండి అందుతున్నాయని కేంద్ర వర్గాలు వెల్లడించాయి. గ్యాస్ నిల్వలను అక్రమంగా దాచడం లేదా కృత్రిమ కొరత సృష్టించడం వంటి చర్యలను అరికట్టేందుకు ప్రభుత్వం 'అత్యవసర వస్తువుల చట్టం' (జుంంవత్ఋుశ్రీ జశీఎఎశీఝఅవం ాూష్) ప్రయోగించాలని నిర్ణయించింది. బ్లాక్ మార్కెటింగ్‌ను నియంత్రించడంతో పాటు, పరిశ్రమలకు వెళ్లే గ్యాస్‌ను అవసరమైతే గృహ అవసరాలకు మళ్లించేలా చర్యలు తీసుకుంటున్నారు. వాణిజ్య సిలిండర్ల కొరతతో హోటళ్లు, రెస్టారెంట్లు ఇబ్బంది పడకుండా ఐఓసీ, హెచ్‌పీసీఎల్, బీపీసీఎల్ సంస్థల ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్లతో కూడిన ఒక ప్రత్యేక కమిటీని కూడా ఏర్పాటు చేశారు. ప్రస్తుతం దేశవ్యాప్తంగా రోజుకు సుమారు 60 లక్షల సిలిండర్లు సరఫరా అవుతున్నాయని, వినియోగదారులకు గతంలో వలె రెండు మూడు రోజుల్లోనే డెలివరీ ఇచ్చేలా ఏర్పాట్లు చేశామని ప్రభుత్వం తెలిపింది. గ్యాస్ బుకింగ్ గడువును 21 రోజుల నుండి 25 రోజులకు పొడిగిస్తూనే, సరఫరాను స్థిరీకరించామని కేంద్రం స్పష్టం చేసింది.

## గ్రామపంచాయతీలకు శాశ్వత భవనాలు

**మొదటిపేజీ తరువాయి..** పరిపాలన సౌలభ్యం కోసం తహసీల్దార్ మరియు ఎంపీడీవో కార్యాలయాలను ఒకే చోట నిర్మించే అవకాశాలను పరిశీలించాలని అధికారులను ఆదేశించారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో చిన్నారుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని, అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్ల ద్వారా గ్లోబల్ సమ్మిట్ ఒప్పంద కంపెనీలతో కలిపి ఉపాధి కోర్సులను ప్రారంభించాలని సూచించారు. గిరిజన ప్రాంతాల్లో ఇసుక మైనింగ్‌ను ట్రైబల్ ఏజెన్సీల ద్వారానే నిర్వహించాలని, ఐటీడీఏల సహకారంతో గిరిజనులను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దాలని స్పష్టం చేశారు. పర్యాటక రంగంలో భాగంగా కవ్వాల్, శ్రీశైలం టైగర్ జోన్లతో పాటు ఎకో మరియు టెంపుల్ టూరిజం అభివృద్ధికి ప్రణాళికలు రూపొందించాలని ఆదేశించారు. యువతను డ్రగ్స్ బారిన పడకుండా కాపాడేందుకు గ్రామస్థాయిలో కళారూపాల ద్వారా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని కోరారు. మరోవైపు, రాష్ట్రంలో పంచాయతీరాజ్ మరియు గ్రామీణాభివృద్ధి వ్యవస్థను బలోపేతం చేసేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి సీతక్క పేర్కొన్నారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సర బడ్జెట్ వినియోగం మరియు వచ్చే ఏడాది ప్రతిపాదనలపై ఆమె సుదీర్ఘంగా చర్చించారు. కేంద్ర ప్రభుత్వం నుండి రాష్ట్రానికి హక్కుగా రావాల్సిన 15వ ఆర్థిక సంఘం నిధులను ఒక్క రూపాయి కూడా పెండింగ్‌లో లేకుండా సాధించుకోవాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఇందుకోసం అవసరమైన యుటిలిటీ సర్టిఫికెట్లను వెంటనే సమర్పించాలని ఆదేశించారు. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవమైన జూన్ 2 నాటికి అన్ని జిల్లాల్లో నిర్మాణంలో ఉన్న 'ఇందిరా మహిళా శక్తి' భవనాలను పూర్తి చేసి ప్రారంభించాలని లక్ష్యంగా విధించారు. ఏజెన్సీ ప్రాంతాల్లో వేసవి కాలంలో ఎదురయ్యే తాగు మరియు సాగునీటి సమస్యలను పరిష్కరించేందుకు వాటర్ షెడ్ డెవలప్‌మెంట్ కార్యక్రమాలపై ప్రత్యేక దృష్టి సారించాలని మంత్రి సీతక్క స్పష్టం చేశారు.

## భారీ ప్రాజెక్టులకు ఆమోదం

**మొదటిపేజీ తరువాయి..** రవాణా మరియు పారిశ్రామిక రంగాల్లో విప్లవాత్మక మార్పుల కోసం కేబినెట్ అనేక రోడ్డు, రైల్వే ప్రాజెక్టులకు పచ్చజెండా ఊపింది. పశ్చిమ బెంగాల్, జార్ఖండ్ రాష్ట్రాల్లో రైళ్ల రద్దీని తగ్గించేందుకు రూ. 4,474 కోట్లతో అదనపు రైల్వే లైన్ల నిర్మాణానికి ఆమోదం లభించింది. రహదారుల విషయానికొస్తే, రూ. 2,905 కోట్లతో సంత్రాగచ్చి-ఖరగ్‌పూర్ ఫోర్ లేన్ రోడ్డు, రూ. 3,839 కోట్లతో మధ్యప్రదేశ్‌లోని బద్నావర్-తిమర్వానీ మధ్య కొత్త కారిడార్‌ను నిర్మించనున్నారు. ఇది ఉజ్జయిని నగరాన్ని నేరుగా ఢిల్లీ-ముంబై ఎక్స్‌ప్రెస్‌వేతో అనుసంధానిస్తుంది. అలాగే, ఉత్తరప్రదేశ్‌లోని జెవార్ విమానాశ్రయం నుండి ఫరీదాబాద్ వరకు రూ. 3,631 కోట్లతో ఆరు లైన్ల ఎలివేటెడ్ రహదారిని నిర్మించనున్నారు.

మరో కీలక నిర్ణయంలో భాగంగా, తమిళనాడులోని చారిత్రక నగరం మధురై విమానాశ్రయాన్ని అంతర్జాతీయ విమానాశ్రయంగా కేంద్రం ప్రకటించింది. ఈ నిర్ణయం వల్ల మీనాక్షి అమ్మన్ ఆలయం, రామేశ్వరం వంటి పుణ్యక్షేత్రాలకు విదేశీ పర్యాటకుల రాక పెరగడమే కాకుండా, దక్షిణ తమిళనాడులో పారిశ్రామిక, ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయని ప్రభుత్వం భావిస్తోంది. మొత్తంగా ఈ నిర్ణయాలన్నీ దేశవ్యాప్తంగా కనెక్టివిటీని పెంచుతూ, భవిష్యత్ భారత్ నిర్మాణంలో కీలక పాత్ర పోషిస్తాయని అశ్వినీ వైష్ణవ్ స్పష్టం చేశారు.

## 'మిలియన్ మార్చ్'కు15 ఏండ్లు

**మొదటిపేజీ తరువాయి..** నిర్బంధాలు, పోలీసు ఆంక్షలు, దిగ్బంధాలు, ఇనుప కంచెలు ఏవీ ఉద్యమకారుల ఆశయాన్ని ఆపలేకపోయాయని గుర్తు చేశారు. లక్షలాది గొంతుకలు ఏకమై వినిపించిన నినాదం తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావానికి పునాది వేసిందని తెలిపారు. పదిహేనేళ్ల క్రితం ట్యాంక్‌బండ్‌పై వెల్లువెత్తిన ప్రజా ప్రభంజనం నాటి పోరాట స్ఫూర్తిని తలచుకుంటూ, తెలంగాణ అమరవీరులకు ఆయన నివాళులు అర్పించారు. తన పోస్టుకు ఆనాటి చారిత్రాత్మక సంఘటనలకు సంబంధించిన చిత్రాలను కూడా కేటీఆర్ జత చేశారు.

## తెలంగాణాకు అంతర్జాతీయ బ్రాండింగ్

**మొదటిపేజీ తరువాయి..** (డైరెక్షన్ సైనేజ్) ఏర్పాటు చేయాలని, వాటిపై ఆయా ప్రాంతాల చరిత్ర, ప్రాముఖ్యతను క్లుప్తంగా వివరించాలని ఆదేశించారు. పర్యాటక ప్రాంతాల్లో ఫుడ్ కోర్టులు, సమాచార కేంద్రాలు, బోటింగ్, కాటేజీలు వంటి మౌలిక సదుపాయాలను మరింత మెరుగుపరచాలని దిశానిర్దేశం చేశారు.

పర్యాటక శాఖ బస్సుల నిర్వహణపై మంత్రి అధికారులపై తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. తిరుమల ప్యాకేజీలు రద్దయ్యాయనే సాకుతో కోట్లాది రూపాయల విలువైన బస్సులను నిరుపయోగంగా ఉంచడం వల్ల ఆదాయం కోల్పోతున్నామని ఆగ్రహం వ్యక్తం చేశారు. దీనికి ప్రత్యామ్నాయంగా ప్రత్యేక ప్యాకేజీలు, కొత్త రూట్లను అన్వేషించి ఆదాయాన్ని పెంచుకోవాలని స్పష్టం చేశారు. రాష్ట్ర సంస్కృతి, సంప్రదాయాల పరిరక్షణకు ప్రాధాన్యత ఇస్తూ, పర్యాటక కేంద్రాల్లో కళాకారులను ప్రోత్సహించేలా ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టాలని, ప్రసిద్ధ ప్రాంతాల్లో హంపి థియేటర్ల నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని సూచించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిధులతో చేపట్టిన 84 ప్రాజెక్టుల పురోగతిని సమీక్షించిన మంత్రి, టెండర్ల దశలో ఉన్న పనులను వెంటనే ప్రారంభించాలని ఆదేశించారు. నిరర్థకముగా ఉన్న పర్యాటక స్థలాల్లో హోటళ్లు, వెల్నెస్ సెంటర్లు, అమ్యూజ్‌మెంట్ పార్కుల నిర్మాణానికి ఉన్న అవకాశాలను పరిశీలించి ఆదాయ మార్గాలను అన్వేషించాలని, పనుల్లో నిర్లక్ష్యం వహించే అధికారులపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

## లోక్‌సభ స్పీకర్ ఓంబిర్లపై అవిశ్వాసం

**జగదంబికా పాల్ ప్రత్యేక స్పీకర్‌గా విధులు**

**చర్చను ప్రారంభించిన కాంగ్రెస్ ఎంపి జావెద్**

**విపక్ష నేతను అవమానిస్తూ మాట్లాడేందుకు నిరాకరించారని ఆరోపణ**

**కాంగ్రెస్ సంప్రదాయాలు పాటించడం లేదన్న కిరణ్ రిజిజు**

**నెహ్రూను తిట్టేవారు ఆయనను జపిస్తున్నారంటూ ప్రియాంక ఎదురుదాడి**

**న్యూఢిల్లీ,మార్చి10 :** లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లాపై అవిశ్వాస తీర్మానం గురించి లోక్‌సభలో చర్చ ప్రారంభమైంది. ఓం బిర్లాపై అవిశ్వాస తీర్మానాన్ని కాంగ్రెస్ ఎంపీ మహమ్మద్ జావెద్ లోక్‌సభలో మంగళవారం ప్రవేశపెట్టారు. అనంతరం దీనిపై చర్చ ప్రారంభమైంది. ఈ చర్చ కోసం పది గంటల సమయం కేటాయించారు. అనంతరం తీర్మానంపై ఓటింగ్ నిర్వహించనున్నారు. స్పీకర్ ఓం బిర్లా నిష్పక్షపాతంగా వ్యవహరించడం లేదని, ఆయన అధికార పార్టీ భాష మాట్లాడుతున్నారని తీర్మానాన్ని ప్రవేశపెట్టిన కాంగ్రెస్ ఎంపీ మహమ్మద్ జావెద్ ఆరోపించారు. అనంతరం అవిశ్వాస తీర్మానంపై కేంద్రమంత్రి కిరణ్ రిజిజు చర్చను ప్రారంభించారు. స్పీకర్‌పై అవిశ్వాస తీర్మానం గురించి చర్చ జరుగుతున్న సమయంలో సభను నడిపేందుకు ప్రత్యేక సభాపతిని నియమించాలని విపక్షాలు డిమాండ్ చేశాయి. ఈ డిమాండ్‌కు కేంద్రం అంగీకరించింది. సీనియర్ ఎంపీ, చైర్ పర్సన్స్ ప్యానెల్ సభ్యుడు జగదాంబికా పాల్‌ను నియమించింది. ఆయన నేతృత్వంలో ప్రస్తుతం స్పీకర్ ఓం బిర్లా అవిశ్వాస తీర్మానంపై చర్చ చేపట్టారు. ప్రతిపక్షాల తరపున కాంగ్రెస్ ఎంపి గౌరవ్ గొగోయ్ మాట్లాడుతూ.. భారత్-అమెరికా వాణిజ్య ఒప్పందం సహా పలు అంశాలపై లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీకి

మాట్లాడేందుకు యత్నించారని, కానీ స్పీకర్ అనుమతినివ్వలేదని అన్నారు. ప్రతిపక్ష ఇండియా కూటమికి లోక్‌సభలో సుమారు 200మంది సభ్యులున్నప్పటికీ.. డిప్యూటీ స్పీకర్ లేరని అన్నారు. డిప్యూటీ స్పీకర్ లేకుండా సభ ఎలా నడుస్తుందో దేశ ప్రజలు చూడాలని అన్నారు. మైక్‌ని కూడా ఆయుధంగా వినియోగి స్తున్నారని అన్నారు. ఎన్‌డిఎ సభ్యులకు మాట్లాడేందుకు అనుమతినిస్తున్నారని, కానీ ప్రతిపక్షాలకు మాట్లాడేందుకు మైక్‌ని ఇచ్చేందుకు నిరాకరిస్తున్నారని అన్నారు. అయితే కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ సభలో హుందాగా మెలగడం లేదని పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు

ఆరోపించారు. ఈ క్రమంలో గతంలో ప్రధాని మోదీని రాహుల్ ఆలింగనం చేసుకున్న ఘటనను ప్రస్తావించారు. ప్రధాని మోదీ దగ్గరకు వచ్చిన రాహుల్.. ఆలింగనం చేసుకొని వెళ్లి తన సీట్లో కూర్చున్నారు. అనంతరం తోటి ఎంపీలను చూసుకుంటూ కళ్లు ఎగరవేశారు. అటువంటి నేతను ఎప్పుడూ చూడలేదు' అని కిరణ్ రిజిజు పేర్కొన్నారు. ఈ సందర్భంగా గతంలో నెహ్రూ చెప్పిన నాటి స్పీకర్ జీవీ మావలాంకర్‌ను సమర్థిస్తూ మాటలను గుర్తుంచుకోవాలని కాంగ్రెస్ నేతలకు సూచించారు. దీనిపై దీటుగా స్పందించిన ప్రియాంకా గాంధీ.. ప్రభుత్వ తీరుపై మండిపడ్డారు.రిజిజు విమర్శలను ఎంపీ ప్రియాంకా గాంధీ తిప్పికొట్టారు. విపక్ష నేత రాహుల్ గాంధీ చెప్పే విషయాలను అధికార పక్షం జీర్ణించుకోలేక పోతోందన్నారు. గడిచిన 12 ఏళ్లలో ప్రభుత్వానికి దీటుగా నిలిచిన వ్యక్తి రాహుల్ ఒక్కరేనని అన్నారు. నెహ్రూను ఎప్పుడూ విమర్శించే వాళ్లు అకస్మాత్తుగా ఆయన్ను ప్రశంసించడం హాస్యాస్పదంగా ఉందన్నారు. అందుకే తనకు నవ్వు వస్తోందన్నారు. నిరంతరం నెహ్రూను ఆడిపోసుకుంటున్న వారు ఆయన గురించి మాట్లాడంతో నవ్వు ఆపుకోలేక పోయానని అన్నారు. అయితే, ప్రధాని మోదీ, రాహుల్ గాంధీ సభలో లేని సమయంలో ఈ చర్చ జరిగింది. ఆ సమయంలో స్పీకర్ స్థానంలో టిడిపికి చెందిన తెన్నేటి కృష్ణప్రసాద్ ఉన్నారు.

## సాగర్ కాలువ పనులను పూర్తి చేయాలి

**హైదరాబాద్, మార్చి 10:** రాజన్న సిరిసిల్ల జిల్లాలో రంగనాయక సాగర్ కాలువ పనులను పూర్తి చేయాలని డిమాండ్ చేస్తూ ఆందోళన చేపట్టిన రైతులను పోలీసులు అరెస్ట్ చేయడాన్ని కేంద్రమంత్రి బండి సంజయ్ తీవ్రంగా ఖండించారు. మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. న్యాయమైన సమస్యల పరిష్కారం కోసం నిరసన తెలుపుతున్న రైతులను అదుపులోకి తీసుకోవడం ప్రజాస్వామ్య విరుద్ధమని మండిపడ్డారు. ఇదేనా ప్రజా ప్రభుత్వ తీరు అని ఆయన ప్రశ్నించారు. రంగనాయక సాగర్ నుండి తంగళ్లపల్లి మండలం మరియు పెద్దలింగాపూర్ ప్రాంతాలకు సాగునీరు అందించే కాలువ పనులను పూర్తి చేయడంలో ప్రభుత్వం ఎందుకు తాత్సారం చేస్తోందని నిలదీశారు.

ఈ కాలువ పనుల కోసం రూ. 3 కోట్ల నిధులు విడుదలయ్యాయని స్థానిక ఎమ్మెల్యే ప్రకటించి ఏడాది గడిచినా, క్షేత్రస్థాయిలో పనులు ప్రారంభం కాలేదని బండి సంజయ్ ఆరోపించారు. ఒకవేళ ఈ పనులు సకాలంలో పూర్తయి ఉంటే సుమారు 9,500 ఎకరాలకు సాగునీరు అందేదని ఆయన స్పష్టం చేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనూ ఈ ప్రాంతానికి నీరందించడంలో విఫలమయ్యారని, కేటీఆర్ రైతు ద్రోహిగా వ్యవహరించారని విమర్శించారు. అటు కాంగ్రెస్, ఇటు బీఆర్ఎస్ వైఫల్యాల వల్ల రైతులు వరుసగా పంట నష్టాలను మూటగట్టుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రైతులకు మద్దతు తెలిపిన బీజేపీ జిల్లా అధ్యక్షుడు గోపీతో పాటు ఇతర నాయకులను అరెస్ట్ చేయడం అక్రమమని, తక్షణమే వారందరినీ బేషరతుగా విడుదల చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో తీవ్ర పరిణామాలు ఉంటాయని హెచ్చరించిన కేంద్రమంత్రి, వెంటనే 11వ ప్యాకేజీ పరిధిలోని కాలువ పనులను పూర్తి చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## బెంగాల్లో ప్రశాంతంగా ఎన్నికల నిర్వహణ

**ఇసి ఆదేవాల మేరకే ఉద్యోగులు పనిచేయాలి**

**అర్హులైన ఏ ఒక్కరి పేరూ తొలగిం చలేదు**

**ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్**

**కోల్‌కతా, మార్చి10** ఓటర్ల జాబితా నుంచి అర్హులైన ఏ ఒక్క ఓటరును తొలగించేది లేదని ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ తెలిపారు. పశ్చిమబెంగాల్‌లో స్వేచ్ఛగా, సజావుగా, ప్రశాంతంగా ఎన్నికలు జరపడానికే ఎన్నికల సంఘం మొదటి ప్రాధాన్యం ఇస్తుందని చెప్పారు. ఎన్నికల పక్రియలో ప్రభుత్వ ఉద్యోగులందరూ ఈసీ ఆదేశాల మేరకు పనిచేయాల్సి ఉంటుందని, ఎలాంటి లోటుపాట్లను సహించేది లేదని తెలిపారు. అసెంబ్లీ ఎన్నికల నిర్వహణకు సంబంధించి వివిధ రాజకీయ పార్టీలు, అధికారులతో వరుస సమావేశాల అనంతరం మీడియాతో సీఈసీ మంగళవారంనాడు మాట్లాడారు.పశ్చిమబెంగాల్‌లో 80,000 పోలింగ్ స్టేషన్లు ఉన్నాయని, వీటిలో 61,000 బూత్‌లు గ్రామీణ ప్రాంతాల్లో ఉన్నాయని సీఈసీ చెప్పారు. ఓటింగ్ పక్రియలో పారదర్శకత, అవకతవకల నిరోధానికి అన్ని పోలింగ్ బూత్‌లలో వెబ్‌కాస్టింగ్ పక్రియ అమలు చేస్తామని తెలిపారు. రాజ్యంగం ప్రకారమే ఎస్ఐఆర్ పక్రియ నిర్వహించామని, పూర్తిగా పారదర్శకతంగా జరిగిందని తెలిపారు. ఢిల్లీ వెళ్లిన తర్వాత ఎన్నికల కమిషన్ సమీక్షా సమావేశం జరుపుతుందని చెప్పారు. పశ్చిమబెంగాల్‌లో హింస మరియు బెదిరింపులకు తావు లేకుండా ఎన్నికలు జరిగేలా చూడటమే తమ ప్రధాన లక్ష్యమని జ్ఞానేష్ కుమార్ పేర్కొన్నారు. రాష్ట్రంలో ఎన్నికల నిర్వహణపై ఇసి రెండు రోజుల పాటు సమీక్ష సమావేశాలు నిర్వహించిన సంగతి తెలిసిందే. మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడారు. రాష్ట్రంలోని చట్ట అమలు సంస్థలు భయం లేదా పక్షపాతం లేకుండా వ్యవహరించాలని ఆదేశించారు. రాష్ట్రంలో ఓటింగ్ శాతం అధికంగా ఉందని, ఓటర్లు మరియు ప్రజలు రాజ్యాంగాన్ని గౌరవిస్తారని అన్నారు. శాంతియుతంగా, స్వేచ్ఛాయుతమైన వాతవారణంలో పోలింగ్ జరిగేలా చూడాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. కాగా, ఎన్నికల ఏర్పాట్లను సమీక్షించేందుకు వచ్చిన సీఈసీకి మంగళవారంనాడు కూడా నిరసనల సెగ తప్పలేదు. మంగళవారం ఉదయం దక్షిణెశ్వర్ కాళి ఆలయాన్ని సందర్శించేందుకు ఆయన వచ్చినప్పుడు కొందరు నల్లజెండాలతో నిరసన తెలుపుతూ 'గో బ్యాక్' నినాదాలు చేశారు. ఆదివారం రాత్రి సీఈసీ రాక సందర్భంగా నేతాజి సుభాష్ చంద్రబోస్ అంతర్జాతీయ విమానాశ్రయం బయట కూడా ఇలాంటి నిరసన ప్రదర్శనలు చేటుచేసుకున్నాయి. ఎస్ఐఆర్ పక్రియ అనంతరం విడుదల చేసిన ఓటర్ల తుదిజాబితా నుంచి పక్షపాత ధోరణితో పెద్దఎత్తున పేర్లు

జన సంఘర్షణ
మా లక్ష్యం సామాన్యుని పక్షం
తెలుగు దినపత్రిక


# భారతదేశం సంస్కృతి సంప్రదాయాలతో విభిన్నమైన దేశం..







మార్చ్ 10 (జన సంఘర్షణ)
అనేక ప్రాంతాలు, మతాలు, కులాలు, మతాలు, భాషలతో కూడిన భారతదేశం, భిన్నత్వంలో ఐక్యతకు చిహ్నం. ఏక్ భారత్ శ్రేష్ట్ భారత్ అనేది అన్ని భారతీయుల మధ్య సామరస్యాన్ని పెంపొందించడానికి భారత ప్రభుత్వం ప్రారంభించిన కార్యక్రమం. ఏక్ భారత్ శ్రేష్ట్ భారత్ కార్యక్రమంలో భాగంగా, తెలంగాణ రాష్ట్రం హర్యానా రాష్ట్రంతో జత చేయబడింది, తద్వారా విద్యార్థులు జత చేసిన రాష్ట్ర భాషలు, సాంస్కృతిక పద్ధతులు, ఆచారాలు మరియు సంప్రదాయాలను అర్థం చేసుకుంటారు. తెలంగాణ మోడల్ స్కూల్, గోపాల్‌పేట, నాగిరెడ్డిపేట ఎల్, 2026 మార్చి 10 (మంగళవారం) మధ్యాహ్నం 2.00 గంటల నుండి ఏక్ భారత్ శ్రేష్ట్ భారత్ ఆధ్వర్యంలో వివిధ కార్యకలాపాలను నిర్వహించింది. ఈ కార్యక్రమంలో వివిధ రాష్ట్రాలపై నృత్యాలు, పాటలు, స్కిట్‌లు మరియు ప్రసంగాలు ఉన్నాయి. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వెంకట్రామ్ రెడ్డి జీహెచ్‌ఎం జెడ్పీహెచ్‌ఎస్ గోపాల్ పేట, వెంకట్ రాజు జీహెచ్‌ఎం జెడ్పీహెచ్‌ఎస్ మాల్తుమ్మెద, లక్ష్మి ఛైర్ పర్సన్ అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ హాజరయ్యారు. చిల్కూరు బాలాజీ ఆలయంలోని శివాలయం పూజారి విద్యార్థులకు ఆశీస్సులతో పదో తరగతి విద్యార్థులందరికీ పెన్నులు పంపారు. పెన్నులు పంపిణీ చేశారు. మహిళా దినోత్సవం సందర్భంగా, పాఠశాలలోని అన్ని మహిళా సిబ్బంది, ఏఏపీసీ చైర్ పర్సన్ లను ప్రిన్సిపాల్ ,అతిథులు శాలువాలతో సత్కరించారు. గోపాల్ పేటలోని తెలంగాణ మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, సిబ్బంది విద్యార్థులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. వివిధ సాంస్కృతిక కార్యక్రమాలలో పాల్గొన్న వారికి ప్రిన్సిపాల్ నుండి బహుమతులు అందుకున్నారు. తెలంగాణ రాష్ట్ర ఆహార పదార్థాలను ప్రదర్శించి, గౌరవ అతిథులకు మరియు మీడియాకు అందించారు. పదవ తరగతి విద్యార్థులు విరాళంగా ఇచ్చిన అలంకరణ వస్తువులను ఈ కార్యక్రమంలో మొదటిసారిగా ఉపయోగించారు. అద్భుతమైన దృశ్యాన్ని ప్రదర్శించినందుకు ప్రిన్సిపాల్ రామ్ ప్రసాద్ పాల్గొన్నవారిని ఉపాధ్యాయులను అభినందించారు. ఎ.రామ్ ప్రసాద్, ప్రిన్సిపాల్, తెలంగాణ మోడల్ స్కూల్, జూనియర్ కళాశాల, గోపాల్ పేట.

# బీర్కూర్ మండల కేంద్రంలో పలు శాఖలను తనిఖీ చేసిన మండల ప్రత్యేక అధికారి ఎన్ మోహన్ రెడ్డి..

మార్చ్ 10( జన సంఘర్షణ)
బీర్కూర్ మండల కేంద్రంలో మంగళవారం మండల ప్రత్యేక అధికారి ఎన్ మోహన్ రెడ్డి పలు ప్రభుత్వ శాఖలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎంపీడీవో కార్యాలయాన్ని, ప్రభుత్వ వైద్య ఆరోగ్య కేంద్రాన్ని, కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించి అక్కడి పరిస్థితులను పరిశీలించారు, ముందుగా ఎంపీడీవో కార్యాలయాన్ని సందర్శించిన ఆయన కార్యాలయంలో నిర్వహిస్తున్న పలు రికార్డులను పరిశీలించి సిబ్బంది పనితీరును అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ పథకాల అమలు విధానం కార్యాలయ నిర్వహణపై సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించిన ప్రత్యేక అధికారి విద్యార్థినిలతో మాట్లాడి పాఠశాల భోజన మేనును గురించి అడిగి తెలుసుకున్నారు. విద్యార్థినిలకు అందిస్తున్న సౌకర్యాలు విద్యా వాతావరణం గురించి అడిగి తెలుసుకున్నారు. విద్యార్థినిలకు అందిస్తున్న సౌకర్యాలు విద్యా వాతావరణం గురించి తెలుసుకొని పాఠశాలలు నిర్వహిస్తున్న రికార్డులు స్టాక్ రిజిస్టర్ పరిశీలించారు. పాఠశాల నిర్వహణపై సంతృప్తి వ్యక్తం చేస్తూ విద్యార్థినిలు పరీక్షల సమయంలో భయపడకుండా పరీక్షల సమయంలో ధైర్యంగా పరీక్షలు రాయాలన్నారు. మంచి ఫలితాలు సాధించి పాఠశాలకు తల్లితండ్రులకు మంచి పేరు తీసుకురావాలని విద్యార్థినిలను ప్రోత్సహించారు. తర్వాత ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి ఆసుపత్రిలో నిర్వహిస్తున్న సేవలను పరిశీలించారు. ఆసుపత్రికి వచ్చే ప్రతి రోగికి సరైన వైద్య సేవలను అందించాలని సూచించారు. ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లు, రోగుల యోగక్షేమాలను తెలుసుకొని అవసరమైన చికిత్సలు అందించాలని ఆదేశించారు. రోగుల వ్యాధులకు అనుగుణంగా సరైన మందులు ఇవ్వాలని కూడా చూపించారు. ఆసుపత్రిలో నిర్వహిస్తున్న రికార్డులను పరిశీలించి వైద్య సేవలపై సంతృప్తి వ్యక్తం చేశారు. ఆయన వెంట





బీర్కూరు మండల సూపర్డెంట్ భాను ప్రకాష్, ఎంపీ ఓ మైభూబ్, బీర్కూర్ గ్రామ పంచాయతీ కార్యదర్శి గంగారం పలు శాఖల అధికారులు సిబ్బంది బాలికలు తదితరులు పాల్గొన్నారు.

# మైనర్ పిల్లలు వాహనాలు నడపకుండా చర్యలు తీసుకోవాలి

❑ **బయ్యారం పోలీసు శాఖకు సూచన**

భద్రాద్రి కొత్తగూడెం ఇల్లెందు ప్రతినిధి:( జన సంఘర్షణ)
బయ్యారం మండల పరిధిలోని కొన్ని గ్రామాల్లో ఇటీవల 18 సంవత్సరాల లోపు ఉన్న మైనర్ పిల్లలు బైకులు, ట్రాక్టర్లు నడుపుతున్నట్లు గ్రామస్థులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కొంతమంది ట్రాక్టర్ యజమానులు కూడా తమ పనుల కోసం మైనర్ పిల్లలతో ట్రాక్టర్లు నడిపిస్తున్నట్లు సమాచారం అందుతోంది. ఇది చట్ట విరుద్ధమైనదే కాకుండా అత్యంత ప్రమాదకరమైనవిషయం. ఇలాంటి పరిస్థితులు కొనసాగితే తీవ్రమైన రోడ్డు ప్రమాదాలు జరిగే అవకాశముందని గ్రామ ప్రజలు భయాందోళనలు వ్యక్తం చేస్తున్నారు. అందువల్ల బయ్యారం మండల పోలీస్ శాఖ ఈ విషయాన్ని గమనించి ప్రత్యేకంగా డ్రైవ్ నిర్వహించి, మైనర్ పిల్లలు వాహనాలు నడపకుండా కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు ప్రజలకు అవగాహన కల్పించాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు. పిల్లల భద్రత, గ్రామ ప్రజల రక్షణ దృష్ట్యా ఈ అంశంపై పోలీస్ శాఖ ప్రత్యేక



చొరవ తీసుకోవాలని ప్రజల తరఫున ఒక కామన్ మ్యాన్ గా వినయపూర్వకంగా విజ్ఞప్తి చేస్తున్నాను.

# ఆదిత్య ఉచిత మెడికల్ అకాడమీ బ్రోచర్‌ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే కోరం కనకయ్య

భద్రాద్రి కొత్తగూడెం: ఇల్లెందు ప్రతినిధి:( జన సంఘర్షణ)
ఇల్లందు క్యాంప్ కార్యాలయంలో శాసన సభ్యులు కోరం కనకయ్య ఆదిత్య ఉచిత మెడికల్ అకాడమీ బ్రోచర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అకాడమీ అధినేత హేమవతితో కలిసి నిర్వహించిన ప్రెస్ కాన్ఫరెన్స్‌లో ఎమ్మెల్యే మాట్లాడుతూ..ఉమ్మడి ఖమ్మం జిల్లా తో పాటు ఇల్లందు పరిసర ప్రాంతాల్లోని పేద గిరిజన విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ అకాడమీ ద్వారా నీట్, ఐఐటీ, జేఈఈ మెయిన్స్ వంటి పోటీ పరీక్షలకు ఉచిత కోచింగ్ అందిస్తున్నామని తెలిపారు. ఆసక్తి ఉన్న విద్యార్థులు పూర్తి వివరాల కోసం 8074441525 నంబర్‌ను సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు టౌన్ పార్టీ అధ్యక్షులు దొడ్డా డానియల్, ఇల్లందు మండలం మాజీ వైస్ ఎంపీపీ మండల రామ్ మహేష్, నాయకులు మడుగు సాంబమూర్తి, కౌన్సిలర్లు రేఖ స్వరూప, రాధ కమల్ కోరి, చెనిగరపు శృతి, సోనిభాయ్ కోరి, నాయకులు నీరుడు ఉపేంద్ర, ఉల్లింగ విజయలక్ష్మీ, రంప రమ్య తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.




# డివిజన్ అభివృద్ధి పనులను పరిశీలించిన గాంధీనగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ ఎ.పావని వినయ్ కుమార్....

హైదరాబాద్ సిటీ బ్యూరో మార్చ్ 10 ( జనసంఘర్షణ )
ఇటీవల 1కోటి రూపాయల జిఎచ్ఎంసి కార్పొరేటర్ నిధులతో ప్రారంభించుకున్న డివిజన్ అభివృద్ధి పనులలో భాగంగా బాలాజీ ఇంద్రప్రస్థ చౌరస్తా నుండి మళ్యాలం చర్చ్ వరకు నిర్మిస్తున్న నూతన సిసి రోడ్డు పనులను మంగళవారం గాంధీనగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ ఎ.పావని వినయ్ కుమార్ అధికారులు, బిజెపి నేతలతో కలిసి పరిశీలించారు. ప్రజల రాకపోకలకు ఇబ్బందులు కలగకుండా, రహదారులను మెరుగుపరిచే విధంగా డివిజన్ అభివృద్ధికై జిఎచ్ఎంసి కార్పొరేటర్ నిధులతో పలు బస్తీలు కాలనీలలో నూతన సిసి రోడ్ల నిర్మాణం పనులు జరుగుతున్నాయని, కావున త్వరలో పనులు ముగించుకొని ప్రజలకు అందుబాటులోకి తేవాలని అధికారులు, కాంట్రాక్టర్ తో మాజీ కార్పొరేటర్ అన్నారు. కార్యక్రమంలో బిజెపి సికింద్రాబాద్ పార్లమెంట్ జాయింట్ కన్వీనర్ ఎ.వినయ్ కుమార్, ఇంజినీరింగ్ వర్క్ ఇన్స్పెక్టర్ మహేష్, బిజెపి డివిజన్ అధ్యక్షుడు వి.నవీన్ కుమార్, సీనియర్ నాయకులు శ్రీకాంత్, దామోదర్, బాలకృష్ణ, ముత్యాలు, వంజరి నవీన్, మహమూద్, ఆనంద్ రావు, సాయి కుమార్, శివ కృష్ణ స్థానికులు పాల్గొన్నారు.




# సీఎం రేవంత్ రెడ్డి ఎమ్మెల్యే మదన్మోహన్‌ల చిత్రపటానికి పాలాభిషేకం


తాడ్వాయి:మార్చ్ 10 (జనసంఘర్షణ)
తెలంగాణ ప్రభుత్వం రాష్ట్రంలో మహిళా స్వయం సహాయక సంఘాల ఆర్థికాభివృద్ధి, సాధికారత లక్ష్యంగా రూ 'ఇందిరా మహిళా శక్తి భవనాల' నిర్మాణాకి పది లక్షల రూపాయల చొప్పున మంజూరు కావడంతో తాడ్వాయి మండలం వివిధ గ్రామాల డ్వాక్రా సంఘాల మహిళలు హర్షం ఆనంద వ్యక్తం చేస్తూ బ్రాహ్మణపల్లి , కాళోజీవాడి, సంగోజివవాడి సంతాయుపేట్, గ్రామాల స్వయం సహాయక సంఘాల మహిళలు ఆనందంతో తెలంగాణ ముఖ్యమంత్రి సీఎం రేవంత్ రెడ్డి, ఎల్లారెడ్డి నియోజకవర్గ ఎమ్మెల్యే మదన్మోహన్ చిత్రపటానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తల ఆధ్వర్యంలో ఘనంగా పాల అభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు, జుక్కంటి ,వెంకట్ రెడ్డి మార్కెట్ డైరెక్టర్ ,హనుమంత్ రెడ్డి, బ్రాహ్మణపల్లి గ్రామ అధ్యక్షులు, రాజు, ఎల్లారెడ్డి నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షులు గైని శివాజీ, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గడ్డం, వెంకట్ రెడ్డి సంతయ పెట్ సర్పంచ్ భాస్కర్ రెడ్డి, డ్వాక్రా సంఘాల మహిళలు తదితరులు పాల్గొన్నారు.



# పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష అట్టలు, పెన్నుల పంపిణీ

మార్చ్ 10( జన సంఘర్షణ)
బీర్కూర్ మండలం కస్తూర్బా గర్ల్స్ స్కూల్ ఎంజేపీటీబీసీర్ స్కూల్ జడ్.పి.హెచ్.ఎస్ హైస్కూల్, మండలం లోని అన్ని గవర్నమెంట్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని పదవ తరగతి విద్యార్థిని విద్యార్థులకు కోనేరు చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఎన్ఆర్ఐ కోనేరు శశాంక్ సహకారంతో సోమవారం పరీక్ష అట్టలు, పెన్నులు పంపిణీ చేయడం జరిగింది. సర్పంచ్ అరిగే ధర్మ తేజ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలకు పేద ప్రజలకు ఎన్నారై శశాంక్ చేస్తున్న సేవలు అమోఘం గొప్ప మనసున్న వ్యక్తి అని కొనియాడారు. ముమ్ముందు పేద ప్రజల కోసం మండలంలోని ఎటువంటి సహాయం అయినా సరే నేను ముందున్నా అని కోనేరు శశాంక్ గారు చెప్పడం జరిగింది. విద్యార్థులు పదవ తరగతి పరీక్షల్లో మంచి మార్కులు సాధించాలని పేర్కొన్నారు. మండల టాపర్గా నిలిచిన విద్యార్థిని విద్యార్థులకు వారి కుటుంబ సభ్యులకు సన్మానం చేసి ఒక బైస్కిల్ గిఫ్ట్‌గా వారికి ఎల్లప్పుడూ తన వంతు సహాయంగా ఉంటానని ట్రస్ట్ బృందం తెలిపింది. ఈ కార్యక్రమంలో బీర్కూర్ సర్పంచ్ అరిగి ధర్మ తేజ, పాఠశాల ఉపాధ్యాయులు, హావరి గంగారాం, సుధాకర్ యాదవ్, తరుణ్, రాహుల్, మహాన్ రావు, ఏముల నవీన్, పబ్బ శేఖర్, రామ్ రమేష్ ఆలపాటి హరికృష్ణ, నవీన్, రమేష్, కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.



# బాన్సువాడ ఆర్ అండ్ బీ గెస్ట్ హౌస్‌లో తొలితరం..

మార్చ్ 10( జన సంఘర్షణ)
ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే వర్ధంతి సందర్భంగా ఘనంగా నివాళులర్పించిన ఆల్ ఇండియా అంబేద్కర్ సంఘం డివిజన్ నాయకులు. స్త్రీల విద్యాభివృద్ధి వారి హక్కుల కోసం కృషి చేసిన తొలితరం మహిళా ఉద్యమకారిణి గొప్ప సంఘసంస్కర్త సావిత్రిబాయి పూలే వర్ధంతి సందర్భంగా ఆమె చేసిన చేవలను నిరంతరం స్మరించుకోవాలని ఆల్ ఇండియా అంబేద్కర్ సంఘం డివిజన్ నాయకులు ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఆలిండియా అంబేద్కర్ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బంగారు మైసయ్య, బాన్సువాడ మున్సిపల్ వైస్ చైర్మన్ మహమ్మద్ రేష్మ బేగం ఎజాజ్, బాన్సువాడ డివిజన్ అధ్యక్షులు దేశయ్ పేట్ ప్రశాంత్, బాన్సువాడ ఏఎంసీ మాజీ చైర్మన్ నర్సింలు, డివిజన్ నాయకులు మన్నే చిన్న సాయిలు, గైని రవి, పరశురాంవాగ్ మరే, మారుతి, శివ, మాల ఉద్యోగ సంఘం నాయకులు దొనకంటి పాండురంగం, బ్రహ్మం బీసీ సంఘం నాయకులు బుల్లెట్ రాజు, మైనార్టీ సంఘం నాయకులు రఫీ మహమ్మద్ బాయ్, అంబేద్కర్ సంఘం నాయకులు పోతురాజు, సాయిలు, బేగరి రాజు తదితరులు పాల్గొన్నారు.



జన సంఘర్షణ
తెలుగు దినపత్రిక



# అమెరికా సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా పోరాడుదాం

- ఆర్‌టిసి క్రాస్ రోడ్లో జరిగిన ప్రజా సంఘాల నిరసనలో నాయకుల పిలుపు




హైదరాబాద్ సిటిబ్యూరో మార్చ్ 10( జనసంఘర్షణ )

అమెరికా సామ్రాజ్యవాదం దురాక్రమణకు వ్యతిరేకంగా ఈరోజు ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఇరాన్ పై అమెరికా ఇజ్రాయిల్ దాడిని ఖండిస్తూ ఆర్టీసీ క్రాస్ రోడ్ లో నిరసన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి .సాగర్, కెవిపిఎస్ రాష్ట్ర కార్యదర్శి స్కైలాబు, డివైఎఫ్ఐ రాష్ట్ర, అధ్యక్ష కార్యదర్శులు కోటా రమేష్, అనగంటి వెంకటేష్ ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు ఎస్.రజినీకాంత్ లు మాట్లాడుతూ... అమెరికా ప్రపంచ దేశాలు తమ ఆధీనంలో ఉండాలని ఇతర దేశాల పైన దాడులు చేస్తున్నారు. అమెరికా సామ్రాజ్యవాదం రోజురోజుకు పెట్రేగిపోతున్నది. గాజా, పాలస్తీనా పై యుద్ధం అమెరికా కారణంగా రష్యా ఉక్రెయిన్ పై యుద్ధం నాలుగు సంవత్సరాలు జరిగింది దీని వల్ల భారత దేశం పై కూడా ప్రభావం పడింది, మొన్నటికి మొన్న మాదక ద్రవ్యాలు వినియోగిస్తున్నారూ, అమెరికా కి ఎగుమతి చేస్తున్నారు అని వెనిజులా దేశ అధ్యక్షులు నికోలస్ మదురో అతని భార్యను కిడ్నాప్ చేసి బంధించడం జరిగింది. ట్రంప్ నియంతలాగా వ్యవహరిస్తున్నారని అన్నారు ,ప్రపంచంలోని అనేక దేశాలపై టారిఫ్‌లు విధిస్తూ ఆర్థిక యుద్ధం చేస్తోంది. ఈ పరిస్థితుల్లో ప్రపంచ శాంతికి అతిపెద్ద ప్రమాదం, అమెరికా ఇజ్రాయిల్ సామ్రాజ్యవాద కూటమి వల్ల వేలాది మంది ప్రాణాలు కోల్పోతున్నారు. ఇరాన్ లో ఒక పాఠశాల లో ఉన్న 150 మంది విద్యార్థులపై బాంబు దాడి చేయడం వల్ల చిన్న పిల్లలు మరణించడం జరిగింది, భారత దేశంలో మహా సముద్రంలో ఇరాన్ నౌక పై దాడి చేయడం వల్ల 85 మంది సైనికులు చనిపోయారు, విశ్వ గురువు అని చెప్పుకుంటున్న మోడీ ఇప్పటివరకు మన దేశానికి వచ్చిన నౌకపై దాడి జరిగితే కనీసం ఖండించని పరిస్థితి ఉంది, రష్యా నుంచి పెట్రోల్ కొనుగోలు నిలిపివేసి, తర్వాత మళ్లీ కొనుగోలు ఒక నెల పాటు అనుమతించడం వంటి నిర్ణయాలు కూడా అమెరికా అధ్యక్షులు ట్రంప్ మాట్లాడిన కనీసం మోడీ స్పందన లేదు . భారతదేశ సార్వభౌమత్వంపై అమెరికా పెత్తనం కొనసాగుతుంది అన్నారు. యుద్దాల వల్ల ఆస్తి నష్టం ప్రాణ నష్టం జరుగుతుంది. కావున అమెరికా చమురు నిల్వలు ఉన్న దేశాలు తమ ఆధీనంలో ఉండాలని ఇలా యుద్ధాలు చేయడం సరైనది కాదు. యుద్ధాల వల్ల అమెరికా దగ్గర ఉన్న ఆయుధాలు సరఫరా పెరుగుతుంది. అమెరికా వాణిజ్య ఒప్పందాలు భారత దేశం ప్రజానీకం అంత వ్యతిరేకించాలి. ప్రపంచాన్ని వలస పాలనలోకి నెట్టే ప్రయత్నలను అడ్డుకుందాం, అమెరికా సామ్రాజ్య వాదానికి వ్యతిరేకంగా ప్రతి ఒక్కరు గల గళమెత్తాలి. పశ్చిమాసియా దేశాల్లో ఎగుమతులు, దిగుమతులు ఆగిపోవడం వల్ల భారతదేశానికి కూడా తీవ్ర నష్టం జరుగుతుంది. పశ్చిమ ఆసియా దేశాలకు మన దేశం నుండి బాస్మతి రైస్ ,చేపలు, కూరగాయలు ,పండ్లు, ఎక్కడికి అక్కడ ఆగిపోవడం వల్ల వ్యవసాయ రంగానికి తీవ్ర నష్టం జరుగుతుంది. అదేవిధంగా అమెరికా వాణిజ్య ఒప్పందాల వల్ల ప్రజల పై అధిక భారం పడుతుంది అని అన్నారు. అమెరికా సామ్రాజ్యవాదం నశించాలి, ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఇప్పటికైనా వాణిజ్య ఒప్పందాన్ని రద్దు చేసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం రాష్ట్ర కార్యదర్శి ఆర్ రామ్ నాయక్, రజక సంఘం రాష్ట్ర కార్యదర్శి ఆశయ్య, రైతు సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి మూడ్ శోభనాయక్ , టిపిటిఎల్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు విజయ్ కుమార్, ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యులు రమేష్, జిల్లా ఉపాధ్యక్షులు నాగేందర్,పాటల గోపి తదితరులు పాల్గొన్నారు.

# కిందిస్థాయి అధికారుల నిర్లక్ష్యమే అక్రమ ఇసుక రవాణా!!

- అక్రమ ఇసుక రవాణా చేస్తే కఠిన చర్యలు !
- నిజామాబాద్ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి హెచ్చరిక
- ఇప్పటికైనా అధికారులు కలెక్టర్ మాటపై స్పందిస్తారా వేచి చూడాల్సింది ఉంది !!



నిజామాబాద్ జిల్లా , మార్చ్ 10 ( జన సంఘర్షణ )

జిల్లాలో ఎట్టి పరిస్థితుల్లోనూ ఇసుక అక్రమ రవాణా జరగకూడదని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి హెచ్చరిక జారీ చేశారు. ఇసుకను అక్రమంగా తవ్వకం లేదా రవాణా చేయడం జరిగితే సంబంధిత వ్యక్తులపై చట్టపరంగా కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేశారు. జిల్లాలో ఇసుక అవసరాలను తీర్చడానికి ప్రభుత్వం ఏర్పాటు చేసిన మన ఇసుక వాహనం ఆన్‌లైన్ యాప్ ద్వారానే అనుమతులు తీసుకొని (ఆన్లైన్) రవాణా చేసుకోవాలని వినియోగదారులకు సూచించారు.

**జిల్లాలో ప్రస్తుతం అనుమతులు పొందిన ఇసుక రీచ్‌లు**

మన ఇసుక వాహనం యాప్‌లో 25 ఇసుక రీచ్‌లు . స్థానిక వాగుల్లో ఆయా తహసీల్దార్ అనుమతులతో ఉన్న ఇసుక రీచ్ లు 44 తెలంగాణ మినరల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ద్వారా 8 పట్టా భూములను ఇసుక త్రవ్వకాలకు అనుమతులున్నాయి అని జిల్లా కలెక్టర్ తెలిపారు. తెలంగాణ మినరల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ద్వారా జిల్లాలో ఉన్న ఇసుక అభకాల పాయింట్లు మూడు ఉన్నట్లు జిల్లా కలెక్టర్ వివరించారు. మన ఇసుక వాహనం, తహసీల్దార్ యొక్క ఇసుక రేట్ చార్ట్, అలాగే నూతనంగా సాండ్ బజార్ కూడా బోధన్, నవీపేట్ నిజామాబాద్ లో త్వరలో తెలంగాణ మినరల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ద్వారా అందుబాటులోకి రానుంది అని తెలియచేశారు.. ఇందిరమ్మ ఇండ్లకు, ఇతర అవసరాలకు తప్పనిసరిగా అందుబాటులో ఉన్నా ఇసుక పాయింట్ ల ద్వారా ఇసుకను పొందాలని జిల్లా కలెక్టర్ సూచించారు. ప్రభుత్వం అనుమతి లేకుండా ఎవరూ ఇసుక తవ్వకాలు చేపట్టరాదు ,రవాణా చేయకూడదని దీనిపై కఠిన నిఘా కొనసాగుతుందని తెలిపారు. ఇప్పటివరకు మన ఇసుక వాహనం యాప్ ద్వారా సుమారు 4,766 ట్రిప్పుల ఇసుక బుకింగ్ జరిగింది. దానిద్వారా ప్రభుత్వానికి సుమారు రూ. 34 లక్షల ఆదాయం సమకూరిందని వెల్లడించారు.అందువల్ల ప్రతి ఒక్కరూ ఇసుక అవసరాల కోసం మన ఇసుక వాహనం ఆన్‌లైన్ యాప్ ద్వారానే బుకింగ్ చేసుకోవాలని, ఎట్టి పరిస్థితుల్లోనూ ఇసుక అక్రమ తవ్వకాలు లేదా రవాణా చేయకూడదని జిల్లా కలెక్టర్ గట్టిగా హెచ్చరించారు. అక్రమాలకు పాల్పడే వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

# బోధన్ పట్టణంలో వీక్లీ డైలీ మార్కెట్లలో దొంగల బెడద

మార్చి 10 జన సంఘర్షణ



నిజామాబాద్ జిల్లా బోధన్ పట్టణంలో వీక్లీ మార్కెట్, డైలీ మార్కెట్ ప్రాంతాల్లో దొంగల బెడద పెరుగు తున్నట్లు వ్యాపారులు, ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మార్కెట్‌కు వచ్చే రద్దీని ఆసరాగా చేసుకొని దొంగలు ఏది దొరికితే అది అపహరించి అక్కడి నుంచి మాయం అవుతున్నారని స్థానికులు చెబుతున్నారు. ముఖ్యంగా కూరగాయలు, సరుకులు కొనుగోలు చేయడానికి వచ్చే మహిళలు, వృద్ధులు లక్ష్యంగా చేసుకొని జేబు దొంగతనాలు, బ్యాగులు అపహరించడం వంటి ఘటనలు జరుగుతున్నాయని సమాచారం. దీంతో మార్కెట్‌కు వచ్చే ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు.

# భార్యాభర్తల గొడవ

- నిజం సాగర్ కెనాల్‌లో దూకిన భార్య
- కాపాడిన 108 అంబులెన్స్ సిబ్బంది



వర్ని , మార్చ్ 10 (జన సంఘర్షణ )

నిజామాబాద్ జిల్లా కోటగిరికి చెందిన ఇద్దరు భార్యా,భర్తలు వర్ని బస్టాండ్లో గొడవపడ్డారు. భార్య భర్తల గొడవలు కారణంగా భార్య పక్కనే గల నిజాంసాగర్ ప్రధాన కాల్వలోకి దూకింది. ప్రజలు వెంటనే వర్నికి చెందిన 108 సిబ్బందికి సమాచారం అందించగానే వచ్చి కాల్వలో దూకిన లక్ష్మి అనే మహిళను నీటిలో నుంచి తీసి, ప్రథమ చికిత్స చేసి వారిని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించడం జరిగింది. ప్రభుత్వ ఆసుపత్రిలో లక్ష్మికి చికిత్స అందించి కాపాడడం జరిగింది. వర్ని బస్ స్టాప్ దగ్గర భార్యాభర్తలు గొడవపడి పక్కనగల నిజాంసాగర్ కెనాల్ లో భార్య ఒక్కసారి అద్దంకి చనిపోయే ప్రయత్నం చేయగా అది చూసిన వర్నిక్ చెందిన 108 సిబ్బంది.

# సావిత్రిబాయి పూలే 129వ వర్ధంతి ఘనంగా నిర్వహణ

భద్రాద్రి కొత్తగూడెం.ఇల్లెందు ప్రతినిధి. (జన సంఘర్షణ)



బయ్యారం మండల కేంద్రంలోని జెడ్పీహెచ్ఎస్ఎస్ హైస్కూల్‌లో మహనీయురాలు సావిత్రిబాయి పూలే 129వ వర్ధంతి కార్యక్రమంను బయ్యారం గ్రామ సర్పంచ్ గుగులోత్ శాంతి కిషన్ నాయక్, ఉపసర్పంచ్ ఏనుగుల ఉమా రంజిత్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ శాంతి కిషన్ నాయక్ మాట్లాడుతూ..సావిత్రిబాయి పూలే తొలి మహిళా ఉపాధ్యాయురాలు, సామాజిక సంస్కర్త, మహిళా సాధికారతకు స్ఫూర్తి దాత, రచయిత్రి అని తెలిపారు. ఆ రోజుల్లో మహిళలు ఇంటికే పరిమితమైన సమయంలో ఎన్నో అవమానాలు, అసమానతలు ఎదుర్కొంటూ మహిళా విద్యకు పునాది వేసి "చదువుల తల్లి"గా గుర్తింపు పొందిన మహనీయురాలు అని కొనియాడారు. మహిళగా ఆమె సాధించిన విజయాలు ప్రతి ఒక్కరికి గర్వకారణమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బయ్యారం రిటైర్డ్ టీచర్లు తిరుమల వెంకట్ రెడ్డి, ఆర్.వి. ప్రసాద్ సార్, హనుమంత ప్రసాద్ సార్, ధనంజయ సార్, శాత్విక మణి మేడం, రిటైర్డ్ ఆర్మీ తుపాకుల సతీష్, పాఠశాల సిబ్బంది , ఇతరులు పాల్గొన్నారు.


# నసుర్లాబాద్ గిరిజన గురుకుల సంక్షేమ బాలుర విద్యాలయాన్ని తనిఖీ చేసిన స్పెషల్ ఆఫీసర్ వెంకటేశం



మార్చ్ 10( జన సంఘర్షణ)

నసుర్లాబాద్ మండల కేంద్రంలో గిరిజన గురుకుల సంక్షేమ బాలుర విద్యాలయాన్ని మంగళవారం స్పెషల్ ఆఫీసర్ వెంకటేశం ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యాలయంలోని వివిధ భాగాలను పరిశీలిస్తూ ముందస్తుగా స్టోరేజ్ రూమును సందర్శించారు. అక్కడ నిల్వ ఉంచిన బియ్యం స్టాకును స్టాకును పరిశీలించి వాటి నాణ్యతను నిలువ విధానం గురించి సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. అలాగే వంటశాలలో ఉపయోగించేందుకు నిలువ ఉంచిన కూరగాయలు ఇతర ఆహార పదార్థాలను వాటి పరిస్థితిని పరిశీలించారు. ఈ సందర్భంగా కొంతమంది విద్యార్థులతో మాట్లాడి వారికి అందుతున్న భోజనం వసతి, చదువు సదుపాయాల గురించి అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు సమయానికి పోషకాహారం అందేలా చర్యలు తీసుకోవాలని సిబ్బందికి సూచించారు అలాగే విద్యాలయంలో పరిశుభ్రతను కచ్చితంగా పాటించాలని విద్యార్థుల ఆరోగ్యం పై ప్రత్యేక దృష్టి సారించాలని అన్నారు అనంతరం వంటశాలను సందర్శించి విద్యార్థులకు అందిస్తున్న భోజన పదార్థాలు ఏలా తయారు చేస్తున్నారో అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు అందిస్తున్న మెనూ ప్రకారం ఆహారం అందుతున్నదా లేదా అనే విషయాన్ని ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు వసతి గృహంలో విద్యార్థులు పొందుతున్న సౌకర్యాలు ఆహారాధాన్యతను పరిశుభ్రత పరిస్థితులను కూడా పరిశీలించారు. ఆయన వెంట ఇన్చార్జి ప్రిన్సిపల్ పోసేట్టి, గోవింద్, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు వసతి గృహ సిబ్బంది విద్యార్థులు ఉన్నారు.

# ప్రజా పాలన-ప్రగతి ప్రణాళికలో భాగంగా ముమ్మరంగా అభివృద్ధి పనులు



ఖమ్మం సింగరేణి.ప్రతినిధి :(జన సంఘర్షణ)

ప్రజా పాలన-ప్రగతి ప్రణాళికలో భాగంగా గుంపెల్లగూడెం గ్రామంలో అభివృద్ధి పనులు ముమ్మరంగా కొనసాగుతున్నాయి. గ్రామ సర్పంచ్ కృష్ణవేణి వీరబాబు ఆధ్వర్యంలో గ్రామంలోని పలు ప్రాంతాల్లో పారిశుధ్యం, మౌలిక వసతుల మెరుగుదల, రహదారుల మరమ్మతులు వంటి పనులు వేగవంతంగా చేపడుతున్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. గ్రామ ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పించడం లక్ష్యంగా ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేస్తున్నామని తెలిపారు. గ్రామ అభివృద్ధి కోసం ప్రతి సమస్యను గుర్తించి దశలవారీగా పరిష్కరించేందుకు కృషి చేస్తున్నామని చెప్పారు. గ్రామ ప్రజలు కూడా ఈ పనులకు సహకరించి గ్రామాన్ని మరింత అభివృద్ధి దిశగా తీసుకెళ్లాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, వార్డ్ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక కార్యక్రమం



ఖమ్మం సింగరేణి ప్రతినిధి. (జన సంఘర్షణ )

ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా మంగళవారం సింగరేణి మండలం, అప్పాయిగూడెం సర్పంచ్ దండు ప్రవీణ్ పారిశుధ్య కార్యక్రమంలో చురుకుగా పాల్గొన్నారు. పలుగు పారా పట్టి సర్పంచ్ దండు ప్రవీణ్ ఆధర్శంగా నిలిచారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌తో పాటు గ్రామ సెక్రెటరీ కృష్ణవేణి, వార్డు సభ్యులు అజ్మీర మమత, వాంకుడోత్ రమేష్, వైద్యాధికారి హిమబిందు తదితరులు పాల్గొన్నారు.

# బిర్కూర్ లయన్స్ క్లబ్ వారి ఆధ్వర్యంలో..



మార్చ్ 10 (జన సంఘర్షణ)

ప్రతి మంగళవారం జరిగే ఉచిత కంటి పరీక్షలు 34 మందికి చేయడం జరిగింది. వీరిలో మోతి బిందు ఉన్న 5 గురినీ అపరేశాన్ కొరకు బోధన్‌కి రిఫర్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కంటి వైద్య సహాయకులు సతీష్ ,లయన్స్ క్లబ్ అధ్యక్షులు సితలే రమేష్, జోన్ చైర్మన్ కొట్టురి సంతోష్, శ్రీనివాస్ యాదవ్ గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# సావిత్రిబాయి పూలే 128వ వర్ధంతి వేడుకలు

◆ ఘన నివాళులు తెలియజేసిన బిసి ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు బేరి రామచందర్ యాదవ్



హైదరాబాద్, మార్చి 10 (జన సంఘర్షణ):

భారతదేశ చరిత్రలోనే సామాజిక విప్లవకారుడిగా ఘనతకెక్కిన జ్యోతి బాపూలే సతీమణే "సావిత్రిబాయి పూలే" కులమతాల పేరుతో తం తరాలుగా అణచివేతకు గురైన నిమ్నజాతి ప్రజలకు ఆత్మస్థైర్యం కల్పించి, వారి హక్కుల కోసం పోరాడిన మహనీయుడు మహాత్మ జ్యోతిభాపూలే అర్ధాంగి ఆమె. భర్తకు తగ్గ భార్యగా సావిత్రి కూడా ఎన్నో ఉద్యమాల్లో పాల్గొన్నారు. భారతదేశంలో మహిళా విద్యకు పెద్దపీట వేస్తూ, ముఖ్యంగా అట్టడుగు వర్గాలకు చెందిన స్త్రీలు చదువుకొనేందుకు ఆమె పాఠశాలలు సైతం ప్రారంభించారు. ఆమె విప్లవ ప్రసంగాలు ఆనాటి మహిళల్లో ఎందరికో స్ఫూర్తిని కలిగించాయి. సావిత్రీబాయి 3జనవరి1931 తేదిన మహారాష్ట్రలోని సతారాజిల్లా నాయగవ్ గ్రామంలో జన్మించారు. తొమ్మిదివ యేటనే తమ కుటుంబ సంప్రదాయం ప్రకారం 12 ఏళ్ళ జ్యోతిభాపూలేను ఆమె వివాహం చేసుకున్నారు. పాఠశాలలో కేవలం బ్రాహ్మణ పిల్లలకే పరిమితమైన రోజుల్లో జ్యోతిభాపూలే నిమ్నజాతుల పిల్లల కోసం పాఠశాలలు స్థాపించారు. ఆ తర్వాత సావిత్రిబాయి మహిళల కోసం ఒక ప్రత్యేక పాఠశాలను స్థాపించారు. ఆ విధంగా ఆమె భారతదేశంలో స్థాపించబడిన మొదటి మహిళా పాఠశాలకి అధ్యాపకురాలిగా చరిత్రపుటల్లో స్థానం సంపాదించుకున్నారు. కులాలకతీతంగా దేశంలో అనాథపిల్లల పట్ల అందరూ అక్కర చూపాలనే భావనను ప్రచారం.. తాము సైతం చనిపోయిన ఓ బ్రాహ్మణ యువతి కుమారుడిని దత్తత తీసుకున్నారు. 1890 నవంబరు 28 తేదిన జ్యోతిభాపూలే మరణించిన సమయంలో తన భర్తకు తానే స్వయంగా చితిపెట్టి మరో విప్లవానికి తెరలేపారు సావిత్రి. అలాగే ఆమె భర్త చనిపోయాక తన బొట్టు తీయలేదు.. అలాగే శిరోముండనం చేయించుకోలేదు. దళిత, ఆదివాసీ, గిరిజన, మైనారిటీ కులాల మహిళల ఐక్యతకోసం పాటుబడిన సావిత్రిబాయి తన పాఠశాలల్లో అన్ని మతాలకూ చోటు కల్పించేవారు. ఆమె పాఠశాల ద్వారే ఫాతిమాషేక్ అనే యువతి తొలి ముస్లిం మహిళా అధ్యాపకురాలుగా చరిత్రకెక్కడం గమనార్హం.. 1897లో పూణె నగరంలో ప్లేగు వ్యాధి ప్రబలిపోవడంతో కొన్నివేలమంది ప్రజలు చనిపోయారు. ఆ సమయంలో దళితవాడల్లో రోగగ్రస్తులకు సేవ చేయడానికి నిశ్చయించుకున్నారు సావిత్రిబాయి. గ్రామాలకు తక్షణం వైద్యసహాయం అందించాలని ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి.. ప్రజలకు వైద్యసహాయం అందేలా చూశారు. అయితే అదే ప్లేగు వ్యాధి ఆమెకి సోకి మార్చి 10, 1897న పరమపదించడం విషాదకరం.

# ఏపీలో మరో రెండు ఎకనామిక్ రీజియన్లు

కుప్పం, మార్చి 10(జన సంఘర్షణ):




ఆంధ్రప్రదేశ్లో సమతుల్య అభివృద్ధిని వేగవంతం చేసే లక్ష్యంతో ప్రభుత్వం కీలక ముందడుగు వేసింది. విశాఖపట్నం తరహాలోనే అమరావతి, తిరుపతి కేంద్రాలుగా మరో రెండు ఎకనామిక్ రీజియన్లను ఏర్పాటు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ రీజియన్ల అభివృద్ధి, పర్యవేక్షణ కోసం అమరావతి ఎకనామిక్ రీజియన్ సీఈవోగా పురపాలక శాఖ ముఖ్య కార్యదర్శి సురేష్ కుమార్ను, తిరుపతి ఎకనామిక్ రీజియన్ సీఈవోగా ఎక్సైజ్ శాఖ ముఖ్య కార్యదర్శి ముఖేష్ కుమార్ మీనాను ప్రభుత్వం నియమించింది. 'విజన్ స్వర్ణాంధ్ర-2047' లక్ష్య సాధనలో భాగంగా ఈ మూడు రీజియన్లను గ్లోబల్ ఎకనామిక్ హబ్లుగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ ప్రధాన ఉద్దేశ్యం.

# నిజామాబాద్ పోలీస్ శాఖ పరంగా ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం ఏర్పాట్లు

◆ పోలీస్ కమిషనర్ వెల్లడి !

నిజామాబాద్ జిల్లా, మార్చ్ 10(జన సంఘర్షణ )

నిజామాబాదు జిల్లా పోలీస్ కమిషనరేట్ పరిధిలో తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన-ప్రగతి ప్రణాళికలో భాగంగా రాబోయే 99 రోజులలో పోలీస్ శాఖ తరఫున చేపట్టవలసిన పనులపై పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య, వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా పోలీస్ సిబ్బందికి సూచించిన ముఖ్యమైన అంశాలు మరియు లక్ష్యాలు తెలియజేయడం జరిగింది. మార్చి 6, 2026 నుండి జూన్ 12, 2026 వరకు జరిగే ఈ 99 రోజుల ప్రణాళికను సమర్థవంతంగా అమలు చేయాలని మంగళవారం నాడు పోలీస్ కమిషనర్ కార్యాలయం నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా నిజామాబాద్, ఆర్మూర్, బోధన్, డివిజన్ పరిధిలోని అన్ని పోలీస్ స్టేషన్ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి ఆదేశాలు జారీ చేయడం జరిగింది.

**కీలక కార్యాచరణ అంశాలు ( 99 రోజుల ప్రణాళిక )**

ప్రజా సమస్యల తక్షణ పరిష్కారం : సిబ్బంది కార్యాలయాలకే పరిమితం కాకుండా క్షేత్రస్థాయిలో గ్రామాలను సందర్శించాలని , ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు.

శాంతి భద్రతల పరిరక్షణ: జిల్లాలో పెట్టుబడులను ఆకర్షించడానికి మరియు సర్వతోముఖాభివృద్ధికి శాంతిభద్రతలు కీలకమని, వీటిని కఠినంగా అమలు చేయాలని సూచించారు.

అన్ని పోలీస్ స్టేషన్లో 5ఎస్ విధానం అమలు, రికార్డుల అనుసంధానం, వాహనాల పార్కింగ్ వ్యవస్థ, పోలీస్ స్టేషన్లో రిసెప్షన్ సెంటరు మొదలగునవి క్షుణ్ణంగా అమలు చేయాలి.

నేర నియంత్రణ సాంకేతికత : పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా సీ.సీ.టీవీ. సర్వైలెన్స్ పెంపు, గ్రౌండ్ పెట్రోలింగ్‌ను ముమ్మరం చేయాలని అధికారులకు సూచించారు.

రోడ్డు భద్రత : అరేయ్ అలైవ్ కార్యక్రమాన్ని ముమ్మరం చేయాలని, డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలను కఠినతరం చేయడం, హెల్మెట్, సీట్ బెల్ట్ ప్రాధాన్యతపై ప్రజల్లో అవగాహన కల్పించడం ప్రధాన లక్ష్యాలుగా ఉన్నాయి.

అవగాహన కార్యక్రమాలు : సైబర్ నేరాలు, డ్రగ్స్ దుర్వినియోగం, భరోసా సెంటర్, సఖి సెంటర్ , షీ టీమ్స్ సేవల, మహిళల హక్కులపై ముఖ్యంగా యువత, విద్యార్థులకు అవగాహన కల్పించాలని సిబ్బందిని ఆదేశించారు. పెండింగ్ కేసుల పరిష్కారం త్వరగా పూర్తి చేయాలని సూచించారు. ఇట్టి వీడియో కాన్ఫరెన్స్ నందు కాన్ఫరెన్స్ యందు నిజామాబాద్ అదనపు డీసీపీ ( అడ్మిన్ ) జి. బస్వారెడ్డి, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్, కే. శ్రీధర్ రెడ్డి, సిసిఆర్బి ఇన్స్పెక్టర్, అంజయ్య, ఐటీ సెల్ సిబ్బంది కమ్యూనికేషన్ సిబ్బంది తదితరులు పాల్గొనడం జరిగింది.




# సమస్య పరిష్కారం..బస్తీ వాసుల హర్షం..

హైదరాబాద్ సిటిబ్యూరో /మార్చ్ 10(జనసంఘర్షణ )



గత కొన్ని సంవత్సరాలుగా అపరిష్కృతంగా ఉన్న సమస్య పరిష్కారమవ్వడం పట్ల డివిజన్లోని సంజీవయ్యనగర్ బస్తీవాసులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బస్తీలోని నల్లపోచమ్మ దేవాలయానికి దారిలేకపోవడంతో పండుగల సమయంలో బస్తీవాసులు ఇబ్బందులు ఎదుర్కొన్నారన్నారు. కాంగ్రెస్ సీనియర్ నేతలు గుర్రం చంద్రకళ, శంకర్లు నగర గ్రంథాలయ సంస్థ చైర్మన్ కె.ఉపేందర్రెడ్డి సమస్యను వివరించి పరిష్కరించాలని కోరారు. స్పందించిన ఆయన దేవాలయానికి గేటు ఏర్పాటు చేసి మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఉపేందర్రెడ్డి, గుర్రం చంద్రకళ, శంకర్లను సన్మానించారు. తొలుత ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో నేతలు కె శ్రీనివాస్డి, గడ్డం రాజేష్, రమేష్, శివకుమార్ గౌడ్, సుధాకర్, నర్సింగరావు, రాజయ్య, హరిదాసడ్డి, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# తెలుగు విశ్వవిద్యాలయంలో జర్నలిజం విద్యార్థుల శ్రమదానం

◆ ప్రగతి ప్రణాళికలో భాగంగా ప్రత్యేక కార్యక్రమం.



హైదరాబాద్ మార్చి 10, (జన సంఘర్షణ):

బాచుపల్లిలోని సురవరం ప్రతాపరెడ్డి తెలుగు వర్సిటీలో సామాజిక బాధ్యతలో భాగంగా అధ్యాపకులు, విద్యార్థులు శ్రమదానం చేశారు. ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక పేరుతో తెలంగాణ ప్రభుత్వం ప్రారంభించిన "99 రోజుల కార్యాచరణ ప్రణాళిక" లో యూనివర్సిటీ కూడా భాగస్వామ్యమైంది. వర్సిటీ వీసీ ఆచార్య వెలుదండ నిత్యానందరావు, రిజిస్ట్రార్ ఆచార్య కోట్ల హనుమంతరావు పర్యవేక్షణలో, నోడల్ అధికారి ఆచార్య బీహెచ్. పద్మ ప్రియ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం కొనసాగింది. దీనిలో భాగంగా, తెలుగు విశ్వవిద్యాలయం బాలుర హాస్టల్ పరిసర ప్రాంతాలను పరిశుభ్రం చేశారు. భవన ప్రాంగణాలను, తరగతి గదులను కూడా శుభ్రపరిచారు. ఈ సందర్భంగా పద్మప్రియ మాట్లాడుతూ హాస్టల్ చుట్టుపక్కల ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచడం, పర్యావరణ పరిరక్షణ, విద్యార్థుల్లో సామాజిక బాధ్యత పెంపొందించడం వంటి లక్ష్యాలతో ఈ కార్యక్రమం చేపట్టినట్లు వెల్లడించారు. వర్సిటీలో స్వచ్ఛమైన, ఆరోగ్యకరమైన వాతావరణం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డా. రత్నశ్రీ, డా. రాధ, జర్నలిజం అధ్యాపకులు డా. షేక్ హసీనా, డా. షేక్ సమీర్, డా. వెంకటేశ్వర్లు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఆచన్ పల్లిలో ఇఫ్తార్ విందులో పాల్గొన్న పోలీస్ కమీషనర్

బోధన్, మార్చ్ 10( జన సంఘర్షణ )

నేడు బోధన్ పట్టణంలోని ఆచన్ పల్లిలో అప్నా ఫంక్షన్ హాల్ యందు ముఫ్తి అతిక్ హైమద్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఇఫ్తార్ విందు ఆధ్యాత్మిక వాతావరణంలో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి నిజామాబాద్ పోలీస్ పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య, ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు. మౌలానా సయ్యద్ అబ్దుల్ బాకీ నిర్వహించిన దువాలో సీపీ పాల్గొని , అనంతరం ఉపవాస విరమణ చేశారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ రంజాన్ మాసం విశిష్టతను విశ్లేషణాత్మకంగా వివరించారు. రంజాన్ అనేది కేవలం ఉపవాసాల నెల మాత్రమే కాకుండా, మనస్సును పరిశుభ్రం చేసుకునే ఆత్మపరిశీలన కాలమని అన్నారు. ఉపవాసం ద్వారా నియమం, సహనం, క్రమశిక్షణ పెంపొందుతాయని, పేదల పట్ల కరుణాభావం మరింత బలపడుతుందని పేర్కొన్నారు. దానధర్మాలు, సహనశీలత, సోదరభావం వంటి విలువలు ఈ పవిత్ర మాసంలో మరింత ఆవిష్కృతమవుతాయని చెప్పారు. అల్లా కృపతో సమాజంలో శాంతి, సౌభ్రాతృత్వం, సుఖసంతోషాలు నెలకొనాలని ఆకాంక్షించారు. అలాగే అన్ని వర్గాల ప్రజలు ఐక్యంగా ముందుకు సాగి బోధన్‌కు జిల్లా, రాష్ట్ర స్థాయిలో ప్రత్యేక గుర్తింపు తీసుకురావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బోధన్ ఎసిపి శ్రీనివాస్, సీఐలు వెంకటనారాయణ, విజయబాబు, ఎస్సైలు మచ్చేందర్ రెడ్డి, భాస్కరాచారి, మనోజ్, మహేష్, హబీబ్, మజీద్ కమిటీ సభ్యులు ఎంఐఎం ప్రెసిడెంట్ మీర్ ఇలియాస్ అలీ, కౌన్సిలర్ మునిషీర్ బాబా అడ్వకేట్ అబ్బీద్ సుఫి, కౌన్సిలర్ మీరు గౌస్, ఆసిఫ్ సుల్తాన్ మోల్ సాబ్, మహమ్మద్ ఇమ్రాన్ హుస్సేన్, ముస్లిం సోదరులు పాల్గొన్నారు. సీపీ హాజరుకావడం పట్ల కమిటీ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.




# హెచ్.ఎ.ల్ లో ఘనంగా మహిళా దినోత్సవం వేడుకలు

హైదరాబాద్, మార్చి 10(జన సంఘర్షణ):


అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం రోజు హెచ్.ఎ.ల్ లో గుర్తింపు యూనియన్ హెచ్.ఎ.డబ్ల్యు యూనియన్ ఆధ్వర్యంలో మేనేజ్మెంట్ సహకారంతో వెల్ఫేర్ ఫండ్ సౌజన్యంతో హెచ్.ఎ.ల్ ఆడిటోరియం లో మహిళ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. పరిశ్రమ ఈడి రామ్మోహనరావు, చీఫ్ ఆఫ్ ప్రాజెక్ట్స్ మురళీకృష్ణ,డిజైన్ జనరల్ మేనేజర్ సతీష్ కుమార్ ముఖ్య అతిధులుగా విచ్చేసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం మహిళా కార్మికులు, అధికారులు, అప్రెంటిస్ ట్రైనీలు తమ ఆట పాటలతో ప్రేక్షకులను కనువిందు చేశారు. ముఖ్య అతిదులు మాట్లాడుతూ ప్రతి మగాడి విజయం వెనుక మహిళ ఉంటారని ఈ రోజు మహిళలు అన్ని రంగాల్లో పురుషులతో సమానంగా ముందుకు వెళుతున్నారని ఒక తల్లిగా, చెల్లిగా, అక్కగా, భార్యగా తమ బాధ్యతలను సక్రమంగా నిర్వహిస్తున్నారని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో హెచ్.ఎ.ల్ డీజీయం హెచ్.ఆర్ సూర్యకాంత్ రౌత్, చీఫ్ మేనేజర్ ప్రహ్లాద్, యూనియన్ అధ్యక్షుడు, కన్వీనర్ కె. వెంకటాద్రి,గౌరవ అద్యక్షుడు విజయప్రసాద్, ప్రధానకార్యదర్శి శ్రీనివాస్ బాబు, వర్కింగ్ ప్రెసిడెంట్ కర్క నాగరాజు, గణేష్,చంద్రరావు నాయక్, డిప్యూటీ ప్రధాన కార్యదర్శి రామచందర్, మహిళ నాయకులు మంజుల, జాహ్నవి, భారతి, లత, నీలవేణి, భాగ్య, సునీత, గ్యానేశ్వర్, బాబీ, నాగార్జున, సుధీర్, వెంకటేశ్, వేణుగోపాల్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, కుమార్, ప్రవీణ్, ప్రేమ్ తదితరులు పాల్గొన్నారు.



# చెరువులను కాపాడితేనే నగరానికి భవిష్యత్తు ఉంటుంది

- చూపిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం
- పర్యావరణ పరిరక్షణకు పెద్దపీట వేస్తోంది.
- ఆక్రమణలు తొలగించి, కాలుష్యం నివారించి మూసీ నదిని పునరుద్ధరించుకోవలసిన అవసరం ఉంది.
- లేదంటే భవిష్యత్ తరాలు మనల్ని క్షమించవు
- పీసీసీ సభ్యులు, టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం.

హైదరాబాద్ మార్చి 10,(జన సంఘర్షణ): హైడ్రా పునరుద్ధరించిన నల్లచెరువు ప్రారంభోత్సవ కార్యక్రమానికి విచ్చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డికి పీసీసీ సభ్యులు, టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం కూకట్ పల్లి నియోజకవర్గ స్థానిక సమస్యలపై వినతి పత్రం ఇచ్చినారు. ఈ సందర్భంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ..కూకట్‌పల్లి హైదరాబాద్‌లోని అత్యంత శక్తివంతమైన నియోజకవర్గాలలో ఒకటి, విద్యార్థులు, ఉద్యోగుల జనాభా ఎక్కువగా ఉన్న ప్రధాన విద్యా కేంద్రం, నివాస కేంద్రంగా విస్తృతంగా ప్రసిద్ధి చెందిందని. అదనంగా, వేలాది మంది ప్రయాణికులు కూకట్‌పల్లి నుండి ఐటీ కారిడార్‌కు, ముఖ్యంగా హైటెక్ సిటీకి ప్రతిరోజూ ప్రయాణిస్తారు, ఇది మెరుగైన పౌర మౌలిక సదుపాయాలు, కనెక్టివిటీ అవసరమయ్యే ముఖ్యమైన పట్టణ జోన్‌గా మారుతుంది అన్నారు. కూకట్‌పల్లిలో పెద్ద సంఖ్యలో విద్యార్థులు, యువత నివసిస్తున్నారు. అథ్లెటిక్స్, క్రికెట్, వాలీబాల్, త్రోబాల్, ఇండోర్ బ్యాడ్మింటన్ కోర్టులు, ఫిట్‌నెస్ మౌలిక సదుపాయాలతో కూడిన చక్కటి సముచిత క్రీడా సముదాయాన్ని ఏర్పాటు చేయడం వల్ల విద్యార్థులకు ఎంతో ప్రయోజనం చేకూరుతుందని క్రీడా ప్రతిభను ప్రోత్సహిస్తుందన్నారు. భారీ వర్షాలు మరియు వర్షాకాలంలో కూకట్‌పల్లి, బాలానగర్ ప్రాంతాలలోని అనేక నాలాలు పొంగిపొర్లుతాయి, ఇది సమీప నివాసితులకు తీవ్రమైన ఇబ్బందులు సృష్టిస్తుందని వరదల ప్రమాదాలను కలిగిస్తుందన్నారు. కంచె మరియు చెత్త నివారణ వ్యవస్థలతో పాటు శాశ్వత ఆర్ సీసీ రిటైనింగ్ గోడల నిర్మాణం వ్యర్థాలను డంపింగ్ చేయకుండా నిరోధించడానికి, పారిశుద్ధ్యాన్ని మెరుగుపరచడానిక, చుట్టుపక్కల ప్రాంతాలను రక్షించడానికి సహాయపడుతుంది అన్నారు.



హుస్సేన్ సాగర్ కు దారితీసే దిగువ కనెక్టివిటీ వరకు నాలా డ్రైనేజీ నెట్‌వర్క్‌ను బలోపేతం చేయాలని, సరిగ్గా అభివృద్ధి చేయాలని, ఇది భారీ వర్షాలు, వర్షాకాలంలో సజావుగా నీటి ప్రవాహాన్ని, సమర్థవంతమైన విపత్తు నిర్వహణను నిర్ధారిస్తుంది అన్నారు. కూకట్‌పల్లి, హైటెక్ సిటీ మధ్య ప్రయాణించే రోజువారీ ప్రయాణికులు తీవ్రమైన ట్రాఫిక్ రద్దీని ఎదుర్కొంటున్నారు. సిగ్నల్ రహిత కారిడార్‌లను అభివృద్ధి చేయడం, రోడ్డు మౌలిక సదుపాయాలను బలోపేతం చేయడం, ప్రధాన జంక్షన్‌లను మెరుగుపరచడం, ఆధునిక ప్రజా రవాణా వ్యవస్థలను విస్తరించడం వలన ప్రయాణ సమయం గణనీయంగా తగ్గుతుంది మరియు వేలాది మంది ఉద్యోగులు, ప్రయాణికులకు కనెక్టివిటీ మెరుగుపడుతుంది అన్నారు. పర్యావరణ స్థిరత్వాన్ని పెంపొందించడానికి, ప్రజా శ్రేయస్సును మెరుగుపరచడానికి, పట్టణ గ్రీన్ పార్కులు, ఎకో పార్కులు, వాకింగ్ ట్రాక్‌లు మరియు సరస్సుల చుట్టూ వినోద ప్రదేశాలు, కూకట్‌పల్లిలో అందుబాటులో ఉన్న ప్రభుత్వ భూములను అభివృద్ధి చేయడం వలన నివాసితులకు, ముఖ్యంగా మహిళలు, పిల్లలు, యువత, సీనియర్ సిటిజన్లకు చాలా ప్రయోజనం చేకూరుతుందన్నారు. ఈ విషయంలో గతంలో ఎండోమెంట్స్ డిపార్ట్‌మెంట్ కేటాయించి, ఆ తర్వాత ఆ డిపార్ట్‌మెంట్ స్వాధీనం చేసుకున్న ఉదాసిన్ ముట్ట్‌కు చెందిన భూమిని స్థానిక సమాజ ప్రయోజనం కోసం ఒక పెద్ద పబ్లిక్ ఎకో పార్క్ మరియు వినోద గ్రీన్ స్పేస్ అభివృద్ధి కోసం పరిగణించాలని అన్నారు. కూకట్‌పల్లిలో పెద్ద సంఖ్యలో విద్యార్థుల జనాభాను పరిగణనలోకి తీసుకుని, ఆధునిక సాంకేతికతలు, ఉపాధి ఆధారిత శిక్షణ మరియు వ్యవస్థాపకతపై దృష్టి సారించే ప్రభుత్వ మద్దతుతో కూడిన నైపుణ్యాభివృద్ధి కేంద్రాన్ని ఏర్పాటు చేయడం యువతకు సాధికారత కల్పిస్తుంది. ఉద్యోగ అవకాశాలను పెంచుతుంది అన్నారు. హైదరాబాద్ అభివృద్ధి, అభివృద్ధిలో కూకట్‌పల్లి ఎల్లప్పుడూ ముఖ్యమైన పాత్ర పోషించింది. మీ దార్శనిక నాయకత్వంతో ఈ కార్యక్రమాలు మౌలిక సదుపాయాలను గణనీయంగా బలోపేతం చేస్తాయి. ప్రజా సమస్యలను పరిష్కరిస్తాయి. కూకట్‌పల్లి పరిసర ప్రాంతాల ప్రజల జీవన నాణ్యతను మెరుగుపరుస్తాయి అన్నారు. అదే విధంగా నల్లచెరువు ప్రారంభోత్సవ కార్యక్రమానికి విచ్చేసి సీఎం రేవంత్ రెడ్డి విజయవంతం చేసిన సీనియర్ నాయకులకు, డివిజన్ అధ్యక్ష్యులకు, మహిళా అధ్యక్షురాళ్లకు, కార్యకర్తలకు, మహిళా సోదరిమనులకు పేరు పేరున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

# అధికారుల నిర్లక్ష్యమే ఇటుక బట్టీల నిలయాలకు నిదర్శనం

- రోజురోజుకు మితిమీరి కొనసాగుతున్న ఇటుక బట్టీలు
- రెవిన్యూ వ్యవస్థ, మరియు ఫారెస్ట్ వ్యవస్థ పలు శాఖల నిర్లక్ష్యమే విపరీతంగా కలప బట్టీలకు సప్లై!!
- విచ్చలవిడిగా వెలుస్తున్న ఇటుక బట్టీలు
- ఇటుక కాల్చడానికి పెద్ద ఎత్తున చెట్లు నరికివేత
- విద్యుత్ తీగల కింద ఇటుక బట్టలనిర్వహణ
- బట్టీలను విద్యుత్తు తీగల కింద కాల్చితే ప్రమాదం లేదు (ఏ ఈ.. వివరణ)

నిజామాబాద్ జిల్లా మార్చ్ 10 ( జన సంఘర్షణ ) ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలో ప్రభుత్వ అనుమతులు లేకుండా విచ్చలవిడిగా ఇటుక బట్టీలు వెలుస్తున్నాయి. నిబంధనల ప్రకారం బట్టిలో కొనసాగేలా చర్యలు తీసుకోవలసిన పర్యావరణ శాఖ, రెవెన్యూ, విద్యుత్ శాఖ, అటవీశాఖల అధికారులు పట్టనట్లు వ్యవహరిస్తున్నారని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. దీంతో ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలో ప్రధాన రహదారుల వెంబడి, గ్రామీణ ప్రాంతాలలో ఈ ఇటుక బట్టీల వల్ల పెద్ద ఎత్తున పొగతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అయినప్పటికీ సంబంధిత శాఖ అధికారులు ముడుపులు అందుకుంటూ ఇటుక బట్టీల నిర్వాహకులకు అండగా నిలుస్తున్నారు. ఫలితం ఒకవైపు ఇటుకలు కాల్చడానికి పెద్ద ఎత్తున చెట్లను నరికివేసి ఆ కర్రలతో ఇటుకలను కాలుస్తున్నారు. అయినప్పటికీ అటవీశాఖ అధికారులు ఆ వైపు అడుగులు వేయడం లేదు.. ? ఇదిలా ఉంటే ప్రధాన రహదారి వెంబడి ఇటుక బట్టీల పొగతో ప్రయాణికులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అంతేకాకుండా కొంతమంది రెవెన్యూ శాఖ అధికారుల అండదండలతో ఇటిక తయారు చేయడానికి చెరువులలోని మట్టిని, మొరం తరలించుకొని పోతున్నారు. చూడడానికి ఇటుక బట్టీలు మాత్రమే కానీ ఈ వ్యాపారం కోట్ల రూపాయల్లో కొనసాగుతుంది.! ఒకవైపు కొన్నిచోట్ల ఇటుక బట్టీలకు ఉచితంగా రైతులు తమ పంట పొలాలకు వినియోగించే విద్యుత్తును ఇటుక బట్టీల నిర్వాహకులు వాడుకుంటున్నారు. అంతేకాకుండా కొన్నిచోట్ల ఇటుక బట్టిలు విద్యుత్తు తీగల కింద కాలుస్తుంటే మంట వేడితో విద్యుత్తు తీగలకు ప్రమాదం పొంచి ఉన్నప్పటికీ ట్రాన్స్కో అధికారులు నిర్లక్ష్యం చూపుతున్నారు. కామారెడ్డి జిల్లా నస్రుల్లాబాద్ మండలం బొప్పాస్పల్లిబినుంచి లింగంపల్లి తండా వెళ్లే ప్రధాన రోడ్డు పక్కన ఇటుక బట్టి ఏ విధంగా నిర్వహిస్తున్నారో ఈ చిత్రంలో చూస్తే స్పష్టంగా కనిపిస్తుంది. పైనుంచి విద్యుత్ తీగలు వెళుతుంటే, దాని కిందనే ఇటుకబట్టిని నిర్వహిస్తున్నారు. ఈ ఇటుకలను విద్యుత్ తీగల కిందనే కాలుస్తున్నారు. దీంతో పైన ఉన్న విద్యుత్ తీగలకు ప్రమాదం జరిగే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఎందుకంటే ఇటుక బట్టి కాల్చడానికి కొన్ని రోజులు పడుతుంది. ఈ సమయంలో ఇటుక బట్టి నుంచి వెలువడే వేడి వల్ల ఇటుక బట్టి పైన నుంచి వెళ్తున్న విద్యుత్తు తీగలకు ప్రమాదం ఉన్నప్పటికీ, కళ్ళ ముందే ఇలాంటి ఇటుక బట్టిలు విద్యుత్తు తీగల కింద కొనసాగుతుంటే విద్యుత్ శాఖ అధికారులు మాత్రం అటువైపు దృష్టి పెట్టకపోవడం చూడు విడ్డూరంగా ఉంది ! దీనివల్ల భవిష్యత్తులో విద్యుత్ తీగలకు , ఇటిక బట్టీల నుంచి వస్తున్న వేడి వల్ల







విద్యుత్ తీగలు వేడి వల్ల కాలిపోయి తెగిపోయే ప్రమాదం ఉంది. ఈ విషయంపై విద్యుత్తు తీగల కింద ఇటుకలను కాల్చడం వల్ల విద్యుత్తు తీగలకు ఏమైనా ప్రమాదం ఉందా? అని స్థానిక ట్రాన్స్కో ఏ ఈ అరవింద్ కు వివరణ కోరగా, ఇటికల బట్టి నుంచిష్ట్ర వస్తున్న వేడి వల్ల ఇటుక బట్టీల పైన ఉన్న విద్యుత్ తీగలకు ఎలాంటి ప్రమాదం లేదని చెప్పుకొచ్చారు.. ఇదండీ మన అధికారుల పనితీరుకు నిదర్శనం..!

# కాణిపాకంలో లడ్డు పోటును, అన్న ప్రసాదాన్ని పరిశీలించిన ఆర్‌జెసి చంద్రశేఖర్ ఆజాద్

కాణిపాకం మార్చి 10 (జన సంఘర్షణ):



కాణిపాకం దేవస్థానం లడ్డు పోటును, స్వామివారి అన్న ప్రసాదాన్ని మంగళవారం తిరుపతి జోన్ దేవదాయ శాఖ ఆర్.జె.సి చంద్రశేఖర్ ఆజాద్ పరిశీలించారు. ముందుగా స్వామివారిని దర్శించుకున్నారు. క్వాలిటీన్లు లడ్డు పోటు నందు లడ్డు తయారీ విధానాన్ని ఇంకా మెరుగుపరచాలని సూచించారు. అన్నదానం నందు భక్తులకు మెరుగైన రుచికరమైన అన్నప్రసాదాన్ని అందజేయడానికి సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఈవోలు ఎస్వి కృష్ణారెడ్డి, రవీంద్రబాబు, ధనంజయ, ప్రసాద్, హరి మాధవరెడ్డి, సూపర్డెంట్లు కోదండపాణి, వాసు, తదితరులు పాల్గొన్నారు.

# మహిళలకు విద్య అత్యంత శక్తివంతమైన ఆయుధం

పూతలపట్టు మార్చి 10 (జన సంఘర్షణ):




మహిళలకు విద్య అత్యంత శక్తివంతమైన ఆయుధమని తిరుపతి ఎస్‌పిఎంవివి రిజిస్టర్ ప్రొఫెసర్ డాక్టర్ ఉష అన్నారు. పూతలపట్టు మండలం పి కొత్తకోట లో వేము ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీలో మహిళ సాధికారత సెల్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుకలు మంగళవారంఘనంగా నిర్వహించారు. ఈ సమావేశంలో ఆమె మాట్లాడుతూ జీవితంలో లక్ష్యాలను సాధించాలంటే ఆసక్తి పట్టుదల అవసరమని ఏది అసాధ్యం కాదని, కష్టపడి పనిచేస్తే ప్రతిదీ సాధ్యమేనని ప్రతి యువతి ఒక ఉద్యోగంతో స్వతంత్రంగా నిలబడితే సంతోషమైన జీవితాన్ని గడపగలరని సూచించారు.బయో టెక్నాలజీ ప్రొఫెసర్ డాక్టర్.జోత్స్నా మాట్లాడుతూ ప్రస్తుతం మహిళలు అన్ని రంగాల్లో ముందుకు సాగుతూ అంతరిక్ష రంగంలో క్రీడల్లో పురుషులతో సమానంగా తమ ప్రతిభను చాటుతున్నారని సమాజం అభివృద్ధి చెందాలంటే మహిళలే కీలక పాత్ర వహించాలన్నారు.కళాశాల మహిళా సాధికారత సెల్ కన్వీనర్ డాక్టర్ శశికళ మాట్లాడుతూ విద్యార్థులు తీసుకుని నిర్ణయాలే వారి జీవితాన్ని తీర్చేదిద్దుతాయని కేవలం విద్య ఒకటే భవిష్యత్తును నిర్ణయిస్తుందని తెలిపారు విజయాన్ని సాధించాలంటే ధైర్యం ఆత్మవిశ్వాసం అవసరమన్నారు. వేము కళాశాల అధినేత డాక్టర్. చంద్రశేఖర్ నాయుడు మాట్లాడుతూ కళాశాలలో బాలికలు అత్యుత్తమ ప్రగతి సాధిస్తున్నారని, అన్ని రంగాల్లో మహిళలు పాల్గొని పురుషులతో సమానంగా అభివృద్ధికావాలన్నారు. స్త్రీ లేనిదే ఈ సృష్టి లేదని ఆయన గుర్తు చేశాడు. ప్రిన్సిపాల్ డాక్టర్ నవీన్ కిలారి మాట్లాడుతూ వేము ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీలో సుమారు 52 శాతం మంది విద్యార్థులు అమ్మాయిలు ఉన్నారని కళాశాల పూర్తిగా ర్యాగింగ్ రహిత క్యాంపస్‌గా ఉండటంతో విద్యార్థులు భయపడకుండా విద్యను అభ్యసిస్తున్నారని తెలిపారు. అమ్మాయిలు మానసికంగా దృఢంగా ఉండి ధైర్యంగా ముందు సాగితే అన్ని రంగాల్లో విజయం సాధించి సమాజంలో నిలుస్తారని తెలిపారు.ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ డివి సాయి శిరీష, కళాశాల ప్రొఫెసర్లు, సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# ఆటో డ్రైవర్ నిజాయితీని అభినందించిన వన్ టౌన్ సీఐ

- చిన్న పెద్దయ్య

కడప మార్చి 10 (జన సంఘర్షణ):



మంగళవారం మధ్యా హ్నం మూడు గంటల సమయంలో సిద్దవటం మండలం వంతాటిపల్లి గ్రామానికి చెందిన భూషి విజయ కుమారి భర్త వెంకటసు బ్బారెడ్డి అనువారు ఒక బంగారు నెక్లెస్ ను కడప టౌన్ బంగారు షాపులో రిపేరు చేయిం చుకుని, బట్టలు షాపింగ్ చేసుకుని, సదరు బ్యాగును ఏపీ 04 యు ఏ 0779 నెంబర్ గల ఆటోలో మరిచిపోయి విజయ హోటల్ దగ్గర దిగినట్లు సదరు ఆటో డ్రైవర్ పాత బస్టాండ్ పోయిన తర్వాత బ్యాగును చూసి సదరు బ్యాగును నేరుగా పోలీస్ స్టేషన్‌కు తీసుకువచ్చి అప్పగించడమైనది.అంతట కడప వన్ టౌన్ సిఐ అయిన చిన్న పెద్దయ్య సదరు బంగారు నెక్లెస్ ను పోగొట్టుకున్న వ్యక్తుల గురించి ఆరా తీసి వారిని కనుగొని వారి ఆధార్ కార్డు వెరిఫై చేసి సదరు 35 గ్రాముల బంగారు నెక్లెస్‌ను వారికి అంద జేయడం జరిగినది. సదరు ఆటో డ్రైవర్ అయిన నరసింహ రాజా సీఐ 500/-రూపాయలు నగదు ఇచ్చి ప్రోత్సహించి, అభినం దించడం జరిగింది. బాధితులు వన్ టౌన్ సిఐకి, ఆటో డ్రైవర్ కు కృతజ్ఞతలు తెలియజేసినారు.

# తాటి చెట్టు పైనుండి పడి గీత కార్మికుడికి తీవ్ర గాయాలు



**హనుమకొండ జనసంఘర్షణ**

ఎల్కతుర్తి మండలం తిమ్మాపూర్ గ్రామానికి చెందిన మంద కుమార్ స్వామి(45) గీత కార్మికుడిగా కొనసాగుతూ తన కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. రోజు లాగానే ఆదివారం సాయంత్రం కల్లు తీసేందుకు తాటిచెట్టు ఎక్కిన కుమారస్వామి అదుపుతప్పి కింద పడటంతో తీవ్ర గాయాలు అయ్యాయి. తీవ్ర గాయాలయి రక్తస్రావం అధికంగా ఉండడంతో కుటుంబ సభ్యులు వెంటనే హనుమకొండలోని బ్లూ లైన్ హాస్పిటల్ లో కుమారస్వామిని చేర్చి చికిత్స అందిస్తున్నారు. నిరుపేద కుటుంబానికి చెందిన కుమారస్వామి కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకొని ఆర్థిక సహాయం అందించడంతోపాటు వైద్యానికి సహాయ సహకారాలు అందించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## ఆరేపల్లిలో విషాదం: పాముకాటుతో పాడి ఆవు మృతి..

**-కన్నీరుమున్నీరవుతున్న రైతు**



**సిద్దిపేట జనసంఘర్షణ :**

సిద్దిపేట జిల్లా కోహెడ మండలంలోని ఆరేపల్లి గ్రామంలో ఒక నిరుపేద రైతుకు తీరని లోటు సంభవించింది. పాము కాటుకు గురై పాడి ఆవు మృతి చెందడంతో ఆ కుటుంబం జీవనోపాధిని కోల్పోయింది రైతు బానోత్ సురేష్ ప్రతిరోజూ లాగే సోమవారం రాత్రి తన పాడి ఆవును వ్యవసాయ పొలం వద్ద కట్టివేశారు.మంగళవారం ఉదయం పాలు పితకడానికి వెళ్లిన సురేష్కు, ఆవు విగతజీవిగా పడి ఉండటం కనిపించింది. పరిశీలించగా, ఆవు పాముకాటుకు గురై మరణించినట్లు గుర్తించారు మృతి చెందిన పాడి ఆవు విలువ సుమారు 70 వేల రూపాయల వరకు ఉంటుందని బాధితుడు తెలిపాడు.ఒక పేద రైతుకు జరిగిన ఈ భారీ నష్టాన్ని ప్రభుత్వం గుర్తించాలని, తక్షణమే సంబంధిత అధికారులు స్పందించి బాధిత రైతుకు తగిన నష్టపరిహారం అందించి ఆదుకోవాలని కోరాడు

## ఘనంగా సీఐఎస్ఎఫ్ 57వ స్థాపన దినోత్సవ వేడుకలు







**నాచారం జనసంఘర్షణ :**

దేశంలోని కీలక మౌలిక వసతులు, పరిశ్రమలు, విమానాశ్రయాలు, సముద్ర పోర్టులు, అణు విద్యుత్ కేంద్రాలు, అంతరిక్ష కేంద్రాలు, మెట్రో నెట్వర్క్లు మరియు ఇతర ప్రధాన ప్రభుత్వ సంస్థలకు భద్రతను కల్పించే ప్రముఖ కేంద్ర సాయుధ పోలీస్ దళం సెంట్రల్ ఇండస్ట్రియల్ సెక్యూరిటీ ఫోర్స్ 1969 మార్చి 10న స్థాపించబడింది. ఐదు దశాబ్దాలకు పైగా దేశ భద్రతలో కీలక పాత్ర పోషిస్తున్న ఈ దళం 57వ స్థాపన దినోత్సవాన్ని మంగళవారం సిఐఎస్ఎఫ్ యూనిట్ ఎన్ఎఫ్సి హైదరాబాద్ లో ఘనంగా నిర్వహించారు. సీఐఎస్ఎఫ్ రైజింగ్ డే పరేడ్కు ముఖ్య అతిథిగా ప్రతీక్ కుమార్ చక్రబోర్తి హాజరయ్యారు. పరేడ్ అనంతరం డాగ్ స్క్వాడ్ ప్రదర్శన, ఆయుధ



విన్యాసాలు నిర్వహించగా, సాయంత్రం సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో శంకరరావు బైరెడ్డి, జై శంకర్ సింగ్, అరుణేశ్ రస్తోగి, పి. లక్ష్మి, ఎన్ఎఫ్సీ, ఎలక్ట్రానిక్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ కు చెందిన అధికారులు పాల్గొన్నారు.

## సావిత్రి బాయి ఆశయాలను కొనసాగించాలి

**ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ వై.నరోత్తం**

**ఉప్పల్ జన సంఘర్షణ**

సావిత్రి బాయి పూలే వర్ధంతి సందర్భంగా ఎస్సి కార్పొరేషన్ మాజీ చేర్మెన్ వై.నరోత్తం మంగళవారం కార్యాలయంలో పార్టీ నాయకులతో కలిసి సావిత్రి భాయి పూలే చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించి వర్ధంతిని జరుపుకోవడం జరిగింది,ఈ సందర్భంగా వై.నరోత్తం మాట్లాడుతూ.. ఆడబిడ్డల చదువుకోసం,వారి అభ్యున్నతి కోసం నిరంతరం పాటుపడిన గొప్ప చైతన్య మూర్తి,సామాజిక ఉద్యమకారిణి సావిత్రి భాయి పూలే గారని వారిని స్ఫూర్తిగా తీసుకొని మనమందరం ముందుకు సాగాలని అన్నారు.

# ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో రూపొందించిన భగత్ సింగ్, రాజ్ గురు,సుఖ్ దేవ్ ల 95వ వర్ధంతి హోర్డింగ్ ఆవిష్కరణ

**-భగత్ సింగ్ అడుగుజాడల్లో యువతరం ముందుకు సాగాలి**

**ఏఐవైఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు,కార్యదర్శి వలి ఉల్లా ఖాద్రీ,కల్లూరు ధర్మేంద్ర**

**ఉప్పల్ జన సంఘర్షణ:**

భగత్ సింగ్,రాజ్ గురు, సుఖ్ దేవ్ ల 95వ వర్ధంతి సందర్భంగా ఏఐవైఎఫ్ రాష్ట్ర సమితి ఆధ్వర్యంలో హిమాయత్ నగర్ లోని సత్య నారాయణ రెడ్డి భవన్ వద్ద ఏర్పాటు చేసిన హోర్డింగ్ ను రాష్ట్ర నాయకత్వం విడుదల చేశారు.ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు, కార్యదర్శి వలి ఉల్లా ఖాద్రీ, కల్లూరు ధర్మేంద్ర మాట్లాడుతూ భారతదేశ స్వాతంత్ర్యం కోసం పోరాడిన భగత్ సింగ్ నేటి యువతకు ఆదర్శప్రాయుడని వారు అన్నారు.భగత్ సింగ్ జీవిత




చరిత్ర ను నేటి విద్యార్థులు, యువత అధ్యయనం చేయాలని వారు పిలుపునిచ్చారు.వాస్తవ చరిత్రను పఠనం చేయకపోతే, గోబెల్స్ ప్రచారం చేసే వారు చెప్పే చరిత్రే వాస్తవం అని నమ్మే నీచ పరిస్థితులు నేడు సమాజంలో చూస్తున్నామన్నారు. అందుకే దేశం కోసం నిస్వార్థంగా పోరాడిన భగత్ సింగ్ అడుగుజాడల్లో నడవాలని వారు ఉద్ఘాటించారు.మార్చ్ 23న భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్ ల 95వ వర్ధంతి సందర్భంగా హిమాయత్ నగర్ లోని ఏఐటీయూసీ కార్యాలయం నుండి రామ్ కోఠి లోని భగత్ సింగ్ విగ్రహం వరకు ర్యాలీ నిర్వహిస్తున్నట్లు ఈ కార్యక్రమానికి పలువురు సినీ ప్రముఖులు, సామాజిక నేతలు, తెలంగాణ రాష్ట్ర ప్రజా నాట్యమండలి కార్యదర్శి పల్లె నర్సింహా కళాకారుల బృందం హాజరుకానున్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ నెర్లకంటి శ్రీకాంత్ , రాష్ట్ర ఆఫీస్ బేరర్స్ శంకర్, టి. సత్య ప్రసాద్, శ్రీమాన్, నేతలు కళ్యాణ్, అనీల్ కుమార్,భాను,సిద్దార్థ్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# డ్రగ్స్ రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలి : సీఐ పూర్ణేశ్వర్

**-వేలేరు మండలంలోని పలు గ్రామాల్లో పోలీసుల అవగాహన కార్యక్రమాలు**

**వేలేరు జన సంఘర్షణ :**

మత్తు పదార్థాలు వ్యక్తిగత జీవితాన్ని మాత్రమే కాకుండా సమాజాన్ని కూడా నాశనం చేసే ప్రమాదకరమైన మహమ్మారి అని, డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణం కోసం ప్రతి ఒక్కరూ బాధ్యతగా కృషి చేయాలని సర్కిల్ ఇన్స్పెక్టర్ పూర్ణేశ్వర్ పిలుపునిచ్చారు. హనుమకొండ జిల్లా వేలేరు మండల కేంద్రంతో పాటు పీసర, సోడాష, పెల్లిమల్లి, మల్లికుదుర్ల గ్రామాల్లో వేలేరు పోలీసుల ఆధ్వర్యంలో డ్రగ్స్ నివారణపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు.వేలేరు ఉప పరిశీలకుడు అజ్మీర సురేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో విద్యార్థులు, యువత,గ్రామ ప్రజలకు మత్తు పదార్థాల దుష్ప్రభావాలపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా సీఐ పూర్ణేశ్వర్ మాట్లాడుతూ డ్రగ్స్ అనే మహమ్మారి యువత భవిష్యత్తును పూర్తిగా నాశనం చేస్తుందని హెచ్చరించారు. మత్తు పదార్థాల విక్రయం మరియు వినియోగంపై పోలీసు శాఖ కఠిన చర్యలు తీసుకుంటుందని స్పష్టం చేశారు.గ్రామాల్లో ఎవరైనా డ్రగ్స్




విక్రయిస్తున్నట్లు లేదా వినియోగిస్తున్నట్లు సమాచారం తెలిసిన వెంటనే పోలీసులకు తెలియజేయాలని ప్రజలను కోరారు. సమాజాన్ని మత్తు పదార్థాల బారిన పడకుండా కాపాడటానికి ప్రజల సహకారం అత్యంత అవసరమని ఆయన పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఉప పరిశీలకుడు సురేష్ మాట్లాడుతూ యువత ఎలాంటి మత్తు పదార్థాలకు బానిసలు కావద్దని సూచించారు. చెడు అలవాట్లకు దూరంగా ఉండి చదువు, క్రీడలు వంటి మంచి లక్ష్యాలను ఎంచుకుని వాటిపై దృష్టి పెట్టాలని యువతకు సూచించారు. యువతలో అవగాహన పెంపొందించడం ద్వారా డ్రగ్ సమస్యను అరికట్టడం తమ ప్రధాన లక్ష్యమని తెలిపారు. వేలేరు



పోలీస్ స్టేషన్ పరిధిలో ఈ అవగాహన కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహిస్తున్నట్లు చెప్పారు.అలాగే మల్లికుదుర్ల గ్రామంలో సర్పంచ్ జక్కుల మౌనిక సంపత్ యాదవ్ మాట్లాడుతూ గ్రామంలో నిరంతరం పోలీసుల పెట్రోలింగ్ నిర్వహించి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూడాలని పోలీసులను కోరారు. గ్రామ ప్రజలతో పాటు విద్యార్థులతో కలిసి గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణలో డ్రగ్స్ రహిత సమాజాన్ని నిర్మించేందుకు ప్రతిజ్ఞ చేయించారు.డ్రగ్స్ వ్యసనానికి దూరంగా ఉండి ఆరోగ్యకరమైన సమాజాన్ని నిర్మించేందుకు అందరూ కలిసి ముందుకు రావాలని పోలీసులు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది, గ్రామ సర్పంచ్, గ్రామ పెద్దలు, విద్యార్థులు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ఉప్పల్ భగాయత్ అభివృద్ధికి రూ.13 కోట్ల నిధులు మంజూరు

**-కమ్యూనిటీ హాల్, 10 కిలోమీటర్ల బ్లాక్టాప్ రోడ్ల నిర్మాణానికి శ్రీకారం**

**-ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి కృషి ఫలితం**

**ఉప్పల్ జన సంఘర్షణ:**

ఉప్పల్ నియోజకవర్గ పరిధిలోని ఉప్పల్ భగాయత్ ప్రాంత అభివృద్ధికి రూ.13 కోట్ల నిధులు మంజూరయ్యాయి. ఉప్పల్ నియోజకవర్గ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి కృషి, సహకారంతో ఉప్పల్ భగాయత్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు పలుమార్లు సమర్పించిన వినతిపత్రాలను పరిశీలించిన హెచ్ఎండిఏ అధికారులు ఈ నిధులను వివిధ అభివృద్ధి పనుల కోసం ఆమోదించినట్లు తెలిపారు.ఈ నిధులలో భాగంగా రూ.3 కోట్ల 40 లక్షల వ్యయంతో ఆధునిక సదుపాయాలతో కమ్యూనిటీ హాల్ నిర్మాణ పనులు చేపట్టనున్నారు. అలాగే రూ.9 కోట్ల 60 లక్షలతో సుమారు 10 కిలోమీటర్ల మేర బ్లాక్టాప్ రోడ్ల నిర్మాణ పనులు చేపట్టి కాలనీలో రహదారి సౌకర్యాలను మెరుగుపరచనున్నారు.హెచ్ఎండిఏ లేఔట్ పరిధిలోని రోడ్లపై చెత్త పేరుకుపోవడంతో నివాసితులు ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో అసోసియేషన్ సభ్యుల విజ్ఞప్తి మేరకు 42 మంది పారిశుద్ధ్య కార్మికులను ప్రత్యేకంగా కేటాయించినట్లు అధికారులు తెలిపారు. దీంతో కాలనీలో పారిశుద్ధ్య పరిస్థితులు మెరుగుపడనున్నాయి.అదేవిధంగా లేఔట్లో రైతు బజార్ కోసం కేటాయించిన స్థలంలో కూరగాయల వ్యాపారం సక్రమంగా జరిగేలా అభివృద్ధి పనులు చేపట్టాలని, అలాగే సుమారు 8 ఎకరాల పార్కు స్థలానికి చుట్టూ కాంపౌండ్ వాల్ నిర్మాణం, వాకింగ్ ట్రాక్ ఏర్పాటు, స్ట్రీట్ లైట్లు, పెద్దలు మరియు పిల్లలకు ఆటవిడుపు కోసం అవసరమైన సదుపాయాలు కల్పించాలని ఉప్పల్ భగాయత్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు ఎమ్మెల్యేను కోరారు.ఇక వెస్ట్ సైడ్లో కమ్యూనిటీ హాల్ నిర్మాణం, రోడ్లు, డ్రైనేజ్ వ్యవస్థ, మంచినీటి సరఫరా వంటి పలు సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా, ఆయన సంబంధిత అధికారులతో చర్చించి వాటిని త్వరితగతిన



పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా ప్రాంత అభివృద్ధికి కృషి చేస్తున్న ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డికి ఉప్పల్ భగాయత్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

# పరిసరాల పరిశుభ్రతతోనే మానవాళి మనుగడ

**-కాప్రా చెరువును సందర్శించిన మల్కాజిగిరి కమిషనర్ వినయ్ కృష్ణా రెడ్డి**

**-పలు సూచనలు చేసిన ఉప్పల్ జోనల్ కమిషనర్ రాధిక గుప్తా**

**ఉప్పల్ జన సంఘర్షణ ;**

ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల యాక్షన్ ప్లాన్లో భాగంగా చెరువుల పరిసరాల పరిశుభ్రత కార్యక్రమాన్ని మంగళవారం కాప్రా సర్కిల్ పరిధిలోని కాప్రా చెరువు వద్ద నిర్వహించారు. చెరువు పరిసరాల్లో పేరుకుపోయిన చెత్తాచెదారం, పిచ్చి మొక్కలను తొలగించే కార్యక్రమాన్ని మల్కాజిగిరి జిహెచ్ఎంసి కమిషనర్ వినయ్ కృష్ణా రెడ్డి, ఉప్పల్ జోనల్ కమిషనర్ రాధిక గుప్తా ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో శ్రీనిధి ఇంజనీరింగ్ కాలేజ్ విద్యార్థులు, పారిశుద్ధ్య సిబ్బంది, ఎంటమాలజీ విభాగం సిబ్బంది పాల్గొన్నారు. మొత్తం సుమారు 125 మంది ఈ పరిశుభ్రత కార్యక్రమంలో పాల్గొని చెరువు పరిసరాలను శుభ్రం చేశారు.ఈ




సందర్భంగా కమిషనర్ వినయ్ కృష్ణా రెడ్డి మాట్లాడుతూ చెరువులు సహా నీటి వనరులను పరిరక్షించడం, పరిశుభ్రంగా ఉంచడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. చెరువుల పరిశుభ్రతతో ఆరోగ్యకరమైన జీవన విధానం సాధ్యమవుతుందని తెలిపారు. ప్రజలు కూడా ఈ కార్యక్రమాలకు సహకరించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో కాప్రా సర్కిల్ డిప్యూటీ కమిషనర్ శ్రీహరి, డీఈ (సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్) రవి, సానిటరీ సూపర్వైజర్ సుదర్శన్, ఎంటమాలజీ ఏఈ డి.రమేష్, ఇంజనీరింగ్ విభాగం అధికారులు, టౌన్ ప్లానింగ్ సిబ్బంది, యూబీడీ విభాగం సిబ్బంది, లేక్ ప్రొటెక్షన్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# తాత ఆశయం నెరవేర్చిన మనవడు

**-సిఏ గా రాణించిన మయూర్ సారద**



**జహీరాబాద్ జన సంఘర్షణ**

కఠిన శ్రమ, పట్టుదల ఉంటే ఎంతటి లక్ష్యాన్నైనా ముద్దాడవచ్చు అని నిరూపించాడు జహీరాబాద్కు చెందిన యువకుడు మయూర్ సారద. రాచన్నపేట్ వాస్తవ్యులైన మయూర్ సారద, ఇటీవల విడుదలైన సిఏ ఫలితాల్లో 300 మార్కులకు గాను 190 మార్కులు సాధించి ఉత్తీర్ణత సాధించారు. మయూర్ తండ్రి కీర్తిశేషులు విజయ్కుమార్ సారద (టాక్స్ కన్సల్టెంట్) పదేళ్ల క్రితం అనారోగ్యంతో మరణించారు. అప్పటి నుండి తల్లి సునీత సారద ప్రోత్సాహంతో మయూర్ తన చదువును కొనసాగించారు. మయూర్ తాతగారైన గోవింద్ ప్రసాద్ సారద కూడా టాక్స్ కన్సల్టెంట్గా సేవలందిస్తున్నారు. తమ కుటుంబం నుండి ఎవరో ఒకరు సిఏ కోర్సు పూర్తి చేయాలని ఆయనకు బలమైన కోరిక ఉండేది. తాత ఆశయాన్ని తన లక్ష్యంగా మార్చుకున్న మయూర్, పట్టుదలతో చదివి నేడు సిఏ క్వాలిఫై అయ్యారు.మయూర్ సారద సాధించిన ఈ విజయం పట్ల స్థానికంగా హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి. ఈ సందర్భంగా జహీరాబాద్ మున్సిపల్ కౌన్సిలర్ నామ స్రవంతి రవికిరణ్ మయూర్ నివాసానికి వెళ్లి, ఆయనను శాలువా మరియు పూలమాలతో ఘనంగా సన్మానించి మెమెంటోను బహుకరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సాధారణ కుటుంబం నుండి వచ్చి, తండ్రి లేని లోటును అధిగమించి, తాత ఆశయం కోసం మయూర్ పడ్డ శ్రమ అభినందనీయం. యువతకు ఆయన ఒక స్ఫూర్తిప్రదాత అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు మరియు మిత్రులు పాల్గొని మయూర్కు శుభాకాంక్షలు తెలియజేశారు.

# కూకట్ పల్లి జోనల్ కార్యాలయంలో ఏసీబీ దాడులు రైడ్స్

**18వేల లంచం తీసుకుంటూ పట్టుబడ్డ కమ్యూనిటీ ఆర్గనైజర్ మురళి**

**రెండు లక్షల రూపాయలు సంఘానికి ఇప్పిస్తే 10% ఇవ్వాలని డిమాండ్**

**ఏసీబీ కార్యాలయాన్ని ఆశ్రయించి సమాచారం ఇచ్చిన మహిళలు**



**కూకట్పల్లి జన సంఘర్షణ:**

కూకట్ పల్లి జోనల్ కార్యాలయంలోనీ మూసా పేట్ సర్కిల్లో కమ్యూనిటీ ఆర్గనైజర్ గా పనిచేస్తున్న మురళి అనే ఉద్యోగి మహిళ దగ్గర నుండి 18 వేల రూపాయల లంచం తీసుకుంటూ రెడ్ హ్యాండెడ్ గా పట్టుపడ్డాడని రంగారెడ్డి రేంజ్ ఏసీబీ డిఎస్పి ఆనంద తెలిపారు కూకట్ పల్లి జోనల్ కార్యాలయంలోని మూసాపేట్ సర్కిల్ మూసాపేట డివిజన్లో సీవోగా పనిచేస్తున్న మురళి డ్వాక్రా మహిళా గ్రూప్ సంఘాలను ఆర్గనైజింగ్ నిర్వహిస్తారు. రాష్ట్ర ప్రభుత్వం నుండి మహిళలకు వచ్చే సంక్షేమ నిధులు డ్వాక్రా నిధులు సంఘ సభ్యులకు పంపిణీ చేసే క్రమంలో మహిళా సంఘానికి రెండు లక్షల రూపాయలు ఇప్పిస్తే 10% లంచం కావాలని చెప్పడంతో రెండు లక్షలు ఇప్పిస్తే ఫైనల్ గా 18 వేల ఇవ్వాలని డిమాండ్ చేయడంతో ఏసీబీ అధికారులను ఆశ్రయించారని తెలిపారు. అందులో భాగంగానే మూసాపేట్ సర్కిల్ కార్యాలయంలో కమ్యూనిటీ ఆర్గనైజర్ మురళి పై రైడ్ చేసి మురళి వద్ద నుండి 18 వేల రూపాయలు స్వాధీనం చేసుకున్నామని గత కొంతకాలంగా కూకట్పల్లి జోనల్ కార్యాలయంలో కుత్బుల్లాపూర్ లో విధులు నిర్వహించిన మురళి అక్రమంగా ఎంత సంపాదించాడో వివరాలను సేకరించి చట్టపరంగా చర్యలు తీసుకుంటామని ఏసీబీ డిఎస్పి ఆనంద్ తెలిపారు.

# బోడుప్పల్లో రంజాన్ తోఫాల పంపిణీ

**ముస్లింలకు తోఫాలు పంపిణీ చేసిన సింగిరెడ్డి పద్మారెడ్డి**




**బోడుప్పల్ జన సంఘర్షణ :**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముస్లిం సోదరులకు రంజాన్ పండుగ కానుక అందిస్తున్న రంజాన్ తోఫాల పంపిణీ కార్యక్రమం మల్కాజ్గిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని మసీదులో జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్, బోడుప్పల్ మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్, బోడుప్పల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పోగుల నర్సింహారెడ్డి, మేడ్చల్ జిల్లా బి బ్లాక్ ప్రధాన కార్యదర్శి కొత్త కిషోర్ గౌడ్, మాజీ కార్పొరేటర్లు సింగిరెడ్డి పద్మారెడ్డి, సిస వెంకటేష్ గౌడ్, భుఖ్యా సుమన్, బొమ్మక్ కళ్యాణ్, చీరాల నరసింహ, బోడుప్పల్ కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ పి హరినాద్ రెడ్డి ఇతర నాయకులు పాల్గొని ముస్లిం సోదరులకు రంజాన్ తోఫాలు పంపిణీ చేశారు.

# ప్రజా పాలన సక్రమంగా నిర్వహించాలి

**ఎంఈఓ ఉండేటి ఆనంద్ కుమార్**



**అన్నపురెడ్డిపల్లి జన సంఘర్షణ:**

అన్నపురెడ్డిపల్లి మండల కేంద్రంలోని మహాత్మ జ్యోతిబా పూలే వెనుకబడిన తరగతుల బాలుర డిగ్రీ జూనియర్ కళాశాలలో ప్రజా పాలన -ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ లో మొదటి వారం క్లీన్లినెస్ డ్రైవ్ ( స్వచ్ఛత కార్యక్రమం)లో భాగంగా 10- 03- 2026 న మండల విద్యాధికారి ఉండేటి.ఆనంద్ కుమార్, కళాశాలను సందర్శించి స్టోర్ రూమ్ ను, వంట గదిని, ఆర్వో ప్లాంట్ తరగతి గదులను, వసతి గదులను , స్నానాల గదులను కళాశాల ప్రాంగణం ను తనిఖీ చేశారు. తరువాత విద్యార్థులతో కలిసి సహపంక్తి భోజనం చేసి సంతృప్తి చెందారు. ఈ కార్యక్రమంలో కళాశాల స్పెషల్ ఆఫీసర్ ఎస్ కే బురాన్, డిప్యూటీ వార్డెన్ మధు, అధ్యాపక, అధ్యాపకేతర బృందం

# మహిళా సాధికారతే సమాజ ప్రగతికి పునాది : మాజీ కార్పొరేటర్ బన్నాల గీత

**-ఈస్ట్ కళ్యాణపురిలో ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు**

**- మహిళలకు ధృవపత్రాల అందజేత**

**ఉప్పల్ జన సంఘర్షణ :**

అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని ఉప్పల్ పరిధిలోని ఈస్ట్ కళ్యాణపురిలో మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. చిల్కానగర్ విభాగానికి చెందిన మాజీ కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. చిల్కానగర్ విభాగంలోని చైల్డ్ వికాస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో భారీ కేక్ కట్ చేసి వేడుకలను ప్రారంభించారు. అనంతరం మాట్లాడిన బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ మహిళా సాధికారతే సమాజ ప్రగతికి బలమైన పునాదిగా నిలుస్తుందని అన్నారు. మహిళల అభ్యున్నతికి ప్రతి మహిళ తన వంతు పాత్ర పోషించాలని, సమాజంలో మహిళలు అన్ని రంగాలలో ముందుకు సాగేందుకు పరస్పరం సహకరించుకోవాలని సూచించారు. కుటుంబం నుండి సమాజం వరకు ప్రతి రంగంలో మహిళల పాత్ర అపారమని, నేటి మహిళలు పురుషులతో సమానంగా అన్ని రంగాలలో ముందంజలో ఉన్నారని ఆమె పేర్కొన్నారు. మహిళల కృషి, త్యాగాలను గుర్తించి గౌరవించేందుకు మహిళా దినోత్సవం ప్రత్యేక రోజుగా




నిలుస్తుందని అన్నారు. ఈ సందర్భంగా అందరికీ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. చైల్డ్ వికాస్ ఫౌండేషన్ ద్వారా మహిళల అభివృద్ధి కోసం నిర్వహిస్తున్న కార్యక్రమాలను ఆమె అభినందించారు. ముఖ్యంగా మహిళలతోనే ఎక్కువగా ఈ సంస్థను నడుపుతున్నందుకు సంస్థ చైర్మన్ పుష్పా రెడ్డి, మేనేజర్ రమేష్ మరియు సంస్థలో పనిచేస్తున్న మహిళలను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో భాగంగా టైలరింగ్ శిక్షణ పొందిన సుమారు వంద మంది మహిళలకు బన్నాల గీతా ప్రవీణ్ చేతుల మీదుగా ధృవపత్రాలు అందజేశారు. అనంతరం చైల్డ్ వికాస్ ఫౌండేషన్ చైర్మన్ పుష్పా రెడ్డి మాట్లాడుతూ మాజీ కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్ గత ఐదేళ్ల కాలంలో చిల్కానగర్ విభాగాన్ని సుమారు 126 కోట్ల రూపాయల నిధులతో అభివృద్ధి చేసిన విషయాన్ని గుర్తు చేశారు. ఒక మహిళగా ఆమె అనేక మహిళలకు ఆదర్శంగా నిలిచారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా చైల్డ్ వికాస్ ఫౌండేషన్ మహిళలతో కలిసి




బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ను శాలువాతో సత్కరించి జ్ఞాపిక అందజేశారు. భవిష్యత్తులో ఆమె ఇంకా ఉన్నత పదవులను అధిరోహించి సమాజానికి మరింత సేవ చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గోనె ఫిలిప్స్, ఉప పరిశీలకురాలు డాక్టర్ వి. శ్యామల, సుప్రీంకోర్టు న్యాయవాది దాసరి గ్లోరీ ఆనంద, రచయిత మరియు సామాజిక కార్యకర్త డాక్టర్ గూగు శ్యామల, సుజాత బుర్ల, శారద ఫౌండేషన్ సామాజిక కార్యకర్త డాక్టర్ అనితతో పాటు పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీశ్రీశ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి - జమదగ్ని స్వామివారి కల్యాణ మహోత్సవం

**-ముఖ్య అతిథిగా పాల్గొన్న ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి**

**- భక్తులతో కలిసి ప్రత్యేక పూజలు**

**ఉప్పల్ జన సంఘర్షణ:**

ఉప్పల్ నియోజకవర్గ పరిధిలోని కుషాయిగూడలో శ్రీశ్రీశ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి -- జమదగ్ని స్వామివారి కల్యాణ మహోత్సవం భక్తి శ్రద్ధల మధ్య అత్యంత వైభవంగా నిర్వహించారు. ఆలయ కమిటీ ఆహ్వానం మేరకు ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఆలయంలో నిర్వహించిన కల్యాణ మహోత్సవ కార్యక్రమంలో భక్తులతో కలిసి పాల్గొని అమ్మవారి ఆశీస్సులు స్వీకరించారు. కార్యక్రమం సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు, మంగళవాయిద్యాల నడుమ ఆధ్యాత్మిక వాతావరణంలో మహోత్సవం ఘనంగా సాగింది. భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై అమ్మవారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా పరమేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ రేణుక ఎల్లమ్మ తల్లి కృపా కటాక్షాలు ఎల్లప్పుడూ ప్రజలపై ఉండాలని ప్రార్థించారు. అమ్మవారి ఆశీస్సులతో ఉప్పల్ నియోజకవర్గ ప్రజలందరూ ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు. ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు సమాజంలో ఐక్యతను పెంపొందించడంలో ముఖ్య పాత్ర పోషిస్తాయని తెలిపారు. అనంతరం ఆలయ అర్చకులు మరియు ఆలయ కమిటీ సభ్యులు పరమేశ్వర్ రెడ్డిని, అలాగే బీసీ కమిషన్ సభ్యురాలు బాలలక్ష్మిని శాలువాతో సత్కరించి అమ్మవారి తీర్థప్రసాదాలు అందజేశారు. ఆలయ అభివృద్ధి కోసం కమిటీ సభ్యులు చేస్తున్న సేవలను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ కాసుల రవీంద్ర గౌడ్, తాళ్ల వెంకటేష్ గౌడ్, కాసుల పోచయ్య గౌడ్, తాళ్ల ఆనంద్ గౌడ్, కాసుల



సతీష్ గౌడ్, కూరెల్లి రాఘవేంద్ర గౌడ్, బాదంపల్లి వెంకటేష్ గౌడ్, కాసుల సురేష్ గౌడ్, పంగట్ల రామ్ రాజ్ గౌడ్, సెంటరింగ్ భిక్షపతి, యాదగిరి, సాకేత్, శ్రీనివాస్ రెడ్డి, నిరంజన్ రెడ్డి, శివ, పాండు, ప్రవీణ్, చరణ్, ఆలయ కమిటీ సభ్యులు, స్థానిక గౌడ సంఘం సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# వెంకట్ రెడ్డి నగర్‌లో ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు

**-ముఖ్య అతిథిగా పాల్గొన్న మాజీ కార్పొరేటర్ రజితా పరమేశ్వర్ రెడ్డి**

**ఉప్పల్ జన సంఘర్షణ :**

అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని ఉప్పల్ నియోజకవర్గ పరిధిలోని వెంకట్ రెడ్డి నగర్‌లో మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఉప్పల్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు ఆకారపు అరుణ్ శరణ్య ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ఉప్పల్ విభాగ మాజీ కార్పొరేటర్ రజితా పరమేశ్వర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా రజితా పరమేశ్వర్ రెడ్డి మహిళలకు మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం మాట్లాడుతూ మహిళల సామాజిక, ఆర్థిక, సాంస్కృతిక మరియు రాజకీయ రంగాలలో సాధించిన విజయాలను గుర్తించి గౌరవించేందుకు మహిళా దినోత్సవాన్ని ప్రపంచవ్యాప్తంగా జరుపుకుంటున్నారని పేర్కొన్నారు. మహిళలు అన్ని రంగాలలో ప్రతిభను చాటుకుంటూ సమాజ అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్నారని తెలిపారు. మహిళల సాధికారత, సమాన హక్కులు మరియు సమాజంలో వారి స్థానం మరింత బలపడేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆమె సూచించారు. మహిళల అభివృద్ధి సమాజ ప్రగతికి పునాదిగా నిలుస్తుందని ఆమె పేర్కొన్నారు. మహిళలు ధైర్యంగా ముందుకు సాగి తమ ప్రతిభను ప్రదర్శించాలన్నారు. ఈ కార్యక్రమంలో సేల్స్ పన్నుల శాఖ సహాయ కమిషనర్ మాధవి, సీనియర్ కాంగ్రెస్ నాయకుడు బిలకంటి యాదయ్య, రాగి లతా వెంకటరెడ్డి, సృజన, నాగలక్ష్మి, మహిళా కాంగ్రెస్ నాయకులు లక్ష్మీ గోవింద్, ధనలక్ష్మి, సంధ్య, చైతన్య, పావని, విజయ, సునీత, శోభ, ప్రవీణ, యాకమ్మ, జి. లక్ష్మి, జయశ్రీ, మాధవి, ధనుశ్రీ, కిరణ్మై, రాణి, అనితతో పాటు వెంకట్ రెడ్డి నగర్ మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

విలేకరులు కావలేను

తెలంగాణ & ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుతున్న
జన సంఘర్షణ దిన పత్రికలో పనిచేయుటకు
జిల్లాల వ్యాప్తంగా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గల
వారికి ఆర్.సి. ఇంచార్జీలు, మండల స్థాయి రిపోర్టర్లుగా
పనిచేయుటకు అసాక్తి, ఉత్సహం కలిగిన యువతి,
యువకులు కావలేను. సీనియర్‌లకు ప్రధాన్యత ఇవ్వబడును



వివరాలకు సంప్రదించండి 63050 26524

Printed, published and owned by Rachamallu Madhavi Printed at Kranthi Printing Press, 42/603/1/1-a, Mj Colony, Street no 5, Mjcolony, Moulali Secundrabad, and Published from h.no: 10-10-117/150, Nayi brahmana colony. Neerugonda Hanuman road, Nagaram Nizamabad (m&d) 503001, Telangana, Editor : Rachamallu Madhavi. RNI Reg No :tel/2024/89323, Cell 6305026524, Email:janasangarshana@gmail.co